



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

ఆదివారం 23 నవంబర్ 2025 పేజీలు 8


# అధికారి లేక ఆగిన రిజిస్ట్రేషన్ సేవలు..



### ఇబ్బందులు పడ్డ క్రయవిక్రయదారులు

### నవాబ్ పేట్ తహసీల్దార్ కార్యాలయంలో ఈ పరిస్థితి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 22):** వికారాబాద్ జిల్లా నవాబు పేట్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం రిజిస్ట్రేషన్ సేవలకు అంతరాయం ఏర్పడి క్రయవిక్రయదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. శనివారం 14 భూ రిజిస్ట్రేషన్స్ దరఖాస్తులు రాగా అందులో 6 రిజిస్ట్రేషన్స్ కాగా మిగిలిన 8 మాత్రం పెండింగ్ పెట్టి రిజిస్ట్రేషన్ చేసే అధికారి డిప్యూటీ తహసీల్దార్ నవీన్ రెడ్డి వెళ్లిపోయారు.దింతో భూ క్రయవిక్రయం,సక్సేషన్ కోసం వచ్చిన వారు ఎదురు చూసి భూ రిజిష్టర్ అధికారి లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు.భూభారతి పోర్టల్‌లో స్లాట్ బుక్ చేసుకుని ప్రభుత్వానికి చలాన్ల రూపంలో లక్షలాది రూపాయలు చెల్లించి.రిజిస్ట్రేషన్ల కోసం వస్తే రిజిస్టర్ చేసే అధికారి లేదని సిబ్బంది చెప్పడంతో క్రయవిక్రయదారులు అధికారులు లేదని ముందుగా సమాచారం ఇవ్వాలి కదాఅని ప్రశ్నించారు. ఇటీవలే ఇక్కడ విధులు నిర్వహించిన డిప్యూటీ తహసీల్దార్ కూడా తాను విధులకు ఈ రోజు రావట్లేదు మరో రోజుకు మీ స్లాట్ బుకింగ్ మార్చుకోగలరని వాట్సాప్‌లో

మిగతా 2లో

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కొత్త ఎస్పీ స్నేహ మెహ్రా



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 22):** వికారాబాద్ జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ను జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలను అందజేశారు.

## సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

- ఈ నెల 24న కొడంగల్‌కు సీఎం రేవంత్‌రెడ్డి
- ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

2 లో



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్



చేవెళ్లలోని కమ్యూనిటీ ఆసుపత్రి

## ఇంకెన్నాళ్లీ మొరాయింపు..!

- వికారాబాద్ టి-హబ్‌లో పాడైన యంత్రాలు
- 12 రోజులుగా నిలిచిన డయోగ్నస్టిక్స్ సేవలు
- నానా ఇబ్బందులు పడుతున్న రోగులు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

2 లో




వికారాబాద్‌లోని రోగ నిర్ధారణ పరీక్ష కేంద్రం

సూర్య
www.suryaa.com
ఆదివారం
23 నవంబర్ 2025

# ఇంకెన్నాళ్లీ మొరాయింపు..!

**మొదటిపేజీ తరువాయి...**

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 22) : వికారాబాద్‌లో కొనసాగుతున్న తెలంగాణ డయోగ్నస్టిక్స్ కేంద్రంలో యంత్రాలు తరచూ మొరాయిస్తున్నాయి. కేంద్రం ప్రారంభం నుంచి ఇప్పటి వరకు ఏ ఒక్క రోజు సరిగ్గా పనిచేసిన దాఖలాలు లేవు. ఏడేళ్ల క్రితం ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో ఇప్పటికే అవే యంత్రాలలో నెట్టుకొస్తున్నారు. ఒక యంత్రం పాడైతే ప్రత్యామ్నాయంగా మరో యంత్రం లేకపోవడంతో రక్త పరీక్షలు చేయలేకపోతున్నారు. దీంతో రోగులు నానా ఇబ్బందులు పడుతున్నారు. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు కలపుకుని ఒకే టి-హబ్ ఉండటం.. రోజు రోజుకు రోగుల సంఖ్య పెరుగుతండటంతో మిషన్లపై మరింత భారం పడుతోంది. గత రోజుల క్రితం డయోగ్నస్టిక్స్‌లో యంత్రాలు పాడయ్యాయి. వీటిని మరమ్మత్తులు చేయాలంటే.. జర్మనీ, జపాన్ నుంచి మెకానిక్‌లు రావాల్సి ఉంది. ఇప్పటి రెండు మార్లు మెకానిక్‌లు వచ్చి మరమ్మత్తులు చేసినా యంత్రాల మరమ్మత్తులకు నోచుకోలేవు. కొత్త పార్ట్స్ అమర్చినా ప్రయోజనం లేకుండా పోయింది. వికారాబాద్‌తో పాటు చేవెళ్ల పార్లమెంట్ కేంద్రంలో టి-హబ్ ఉండి ఉంటే.. బాగుండేదని జిల్లా ప్రజలు అంటున్నారు. ఒకే టి-హబ్‌పై భారం పడటంతో యంత్రాలు తరచూ మొరాయిస్తున్నాయంటున్నారు. గతత 12 రోజులుగా డయోగ్నస్టిక్స్ కేంద్రంలో సేవలు నిలిచిపోవడంతో రోగులు గిల గిలా కొట్టుకుంటున్నారు. బయట ప్రైవేట్ డయోగ్నస్టిక్స్ కేంద్రాల్లో వేలకు వేలు ఖర్చుపెట్టలేక ఇబ్బందులు పడుతోన్నారు. చేవెళ్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లోని డయాలసిస్ కేంద్రంలో మూడు షిఫ్టుల్లో రోజుకు 15 మంది డయాలసిస్ చేయించుకుంటున్నారు. కానీ.. డయాలసిస్ చేయాలంటే.. ముందుగా సీబీపీ, ఆర్ఎఫ్‌టి, ఎల్ఎఫ్‌టి రక్తపరీక్షలు తప్పనిసరి. ఈ పరీక్షలు చేశాక వచ్చిన రిపోర్టు ఆధారంగా డయాలసిస్ చేస్తారు. కానీ.. సీబీపీ, ఆర్ఎఫ్‌టి, ఎల్ఎఫ్‌టి రక్తపరీక్షలు ప్రైవేట్‌లో రూ. 1,500 చెల్లించి చేయించుకుంటున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పట్టించుకుని వికారాబాద్‌లోని టి-హబ్‌కు వెంటనే కొత్త యంత్రాన్ని తీసుకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని రోగులు కోరుతున్నారు. ఒకే సెంటర్‌పై భారం పడకుండా చేవెళ్ల పార్లమెంట్ కేంద్రంలో మరో టి-హబ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.


డయాలసిస్ కేంద్రంలో చికిత్సలు పొందుతున్న రోగులు

**పేదలపై భారం పడుతుంది**

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజ్‌భూపాల్‌గౌడ్**

సీఎం సొంత జిల్లాలోనే వైద్య పరికరాలకు వైద్యం చేయాల్సిన పరిస్థి నెలకొంది. టి-హబ్‌లో యంత్రాలు పాడై 12 రోజులు అవుతున్నా నేటికి మరమ్మత్తులకు నోచుకోవడం లేవు. ఒకే యంత్రంపై ఆధారపడితే రోగుల పరిస్థితి ఎలా? వేల వేలు ఖర్చు పెట్టుకోలేని పరిస్థితిలో పేదలు ఉన్నారు. వెంటనే కొత్త యంత్రాలు ఏర్పాటు చేయాలి. ప్రత్యామ్నాయంగా చేవెళ్ల పార్లమెంట్ కేంద్రంలో మరో టి-హబ్‌ను అందుబాటులోకి తీసుకురావాలి. ఆలస్యం చేయడం వల్ల నిరుపేదలపై మరింత భారం పడుతుంది. సీఎం రేవంత్‌రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ తక్షణమే చర్యలు తీసుకోవాలి.

# సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనకు ఏర్పాట్లు పూర్తి చేయాలి



కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 22): ఈ నెల 24న సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్ పర్యటన నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అధికారులను ఆదేశించారు. శనివారం కొడంగల్ పట్టణ శివారులోని ఎన్కెపల్లి గేటు వద్ద అక్షయ పాత్ర కిచెన్‌షెడ్డు నిర్మాణ స్థలాన్ని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్‌తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. విద్యుత్, నీటి వసతి, వైద్య సదుపాయం, మొబైల్ టాయిలెట్స్, స్టేజీ ఏర్పాటు, వీఐపీ పార్కింగ్, భద్రత, ట్రాఫిక్ నియంత్రణకు అన్నీ విభాగాల అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేయాలని సూచించారు. అదే విధంగా సీఎం పర్యటన నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండగా ఏర్పాట్లను వేగవంతం చేయాలన్నారు. అనంతరం హెలిప్యాడ్ ఏర్పాటు పనులను పరిశీలించారు. కలెక్టర్ వెంబడి ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, డీఈవో రేణుకాదేవి, వివిధ శాఖల అధికారులు రవికుమార్, శశాంక్ మిశ్రా, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్, తహసీల్దార్ రాంబాబు తదితరులు ఉన్నారు.

# అధికారి లేక ఆగిన రిజిస్ట్రేషన్ సేవలు

**మొదటిపేజీ తరువాయి...**

మెసేజ్ చేయించినట్లు తెలుస్తుంది. రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన వారు ఆ అధికారి వస్తాడని సాయంత్రం వరకు వేచి చూచి ఆ అధికారి రాకపోవడంతో ఇంటి బాట పట్టారు. గతంలో భూ రిజిస్ట్రేషన్లు తహసీల్దార్ జయరాంకు ఉండగా ఆయన బదిలీ కావడంతో డిప్యూటీ తహసీల్దార్ శ్రీలతకు భూ రిజిస్ట్రేషన్ లాగిన్ ఇవ్వడం జరిగింది. తాసిల్దారుగా బుచ్చయ్య బాధ్యతలు చేపట్టిన సుమారు 5 నెలలు దాటుతున్న ఇప్పటివరకు ఆయనకు లాగిన్ ఇవ్వకపోవడంపై ఆరోపణలు వినిపిస్తున్నాయి. డిప్యూటీ తహసీల్దార్ బదిలీ అయి మరో డిప్యూటీ తహసీల్దార్ బాధ్యతలు తీసుకున్న ఆయనకే భూ రిజిస్ట్రేషన్ లాగిన్ ఉంది. దీంతో ఆ భూ రిజర్వేషన్ అధికారి వచ్చిన రోజే రిజిస్ట్రేషన్ లేకుంటే రిజిస్ట్రేషన్లు మరో రోజుకు బదిలీ అయ్యే పరిస్థితి నవాబ్ పేట్ తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పడింది.

# వెల్కుంట తండాలో.. డిసెంబర్ 8,9 తేదీల్లో గ్లోబల్ సమ్మిట్

## ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 21):కందుకూరు మండలం వైల్కుంట తాండలో డిసెంబర్ 8,9 తేదీల్లో గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. శనివారం జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి ఏర్పాట్లను పరిశీలించారు. గ్లోబల్ సమ్మిట్ నిర్వహించేందుకు చేపడుతున్న ఏర్పాట్లను, హెలిప్యాడ్ పనులను పరిశీలించారు. గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లలో ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పనులు పూర్తి చేయాలని సంబంధితధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, ఏసీపీ కెవి రాజు, తహసీల్దార్ గోపాల్, విద్యుత్ శాఖ అధికారులు న్నారు.


స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి


ఏర్పాట్లకు సంబంధించి అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణరెడ్డి

# నామట్టి - నాదేశం...

● సేజ్ పాఠశాల ప్రాంగణంలో కార్నివల్ కార్యక్రమం ● అలరించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు



మేడిపల్లి ,మేజర్ న్యూస్ (నవంబర్ 22): నామట్టి – నాదేశం అనే నినాదమును పునాదిగా చేసుకొని పీర్జాదిగూడ నగర పరిధిలోని సేజ్ పాఠశాల ప్రాంగణంలో కార్ని వాల్ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ నిధి యూనివర్శిటి చాన్సలర్ నరసింహారెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా ఈ ఎస్ నాయుడు హాజరయ్యారు. అనంతరం వారు ప్రసంగిస్తూ సేజ్ పాఠశాల విద్యార్థులందరం సమిష్టిగా శ్రమించి సమగ్ర భారతావనిని ఈ కార్నివాల్ లో ఆవిష్కృతం చేశారన్నారు. భాషలు, సంస్కృతులు, వైద్య, రవాణ, కృత్రిమ మేధస్సు లాంటి అనేకమైన అంశాల పై ప్రాచీనం నుండి నేటి ఆధునికత వరకే కాకుండా భవిష్యతలో ఎలాంటి సాంకేతికత రాబోతుందో పలు నమూనాల ద్వారా విద్యార్థులు ఈ కార్ని వల్ లో ప్రదర్శించారన్నారు. ఈ నమూనాలు విద్యార్థుల తల్లి దండ్రులను విశేషంగా ఆకట్టుకట్టుకోవడమే కాకుండా నామట్టి – నాదేశం అనే నినాదాన్ని బలపరుస్తూ ప్రతిజ్ఞ చేయడం అభినందించడంతో పాటుగా విద్యార్థుల, ఉపాధ్యాయుల కృషిని ప్రశంసించారు. సాంప్రదాయ పద్ధతిలో ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని అలరించాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీమతి చైత్రా రెడ్డి, అడమిక్ డైరెక్టర్ శ్రీమతి సీతామహాలక్ష్మి, డైరెక్టర్ శ్రీ రోహిత్ రెడ్డి,పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు విద్యార్థిని, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సేజ్ యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు.






# వికారాబాద్ డిసిసి అధ్యక్షునిగా ధారాసింగ్

## గిరిజన నేతకు దక్కిన గౌరవం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 22): వికారాబాద్ డిసిసి అధ్యక్షుడు గా పెద్దేముల్ మండలానికి చెందిన ధారా సింగ్ ను నియమిస్తూ ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసి వేణుగోపాల్ శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. డిసిసి అధ్యక్షునిగా నియమితులైన ధారాసింగ్ ఇదివరకు పెద్దేముల్ జడ్పీటీసీ గా పనిచేశారు. డిసిసి పదవి కోసం చాలా మంది పార్టీ సీనియర్ నాయకులు ప్రయత్నం చేసిన చివరకు పార్టీ ధారా సింగ్‌కు డిసిసి ప్రెసిడెంట్ పదవిని కట్టబెట్టింది. డిసిసి పదవిని దక్కించుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేసిన వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన అర్ధ సుధాకర్ రెడ్డి, రఘువీరారెడ్డి, పరిగికి చెందిన లాల్ కృష్ణ ప్రసాద్ లకు నిరాశ తప్పలేదు.

# చేవెళ్ల బస్సు ప్రమాదంలో అనాథలైన చిన్నారులను పరామర్శించిన బుయ్యాని శ్రీనివాస్ రెడ్డి...

● అనాథలైన చిన్నారులకు అండగా ఉంటా..

● ఆర్బిఓఎల్ సీఈవో బుయ్యాని శ్రీనివాస్ రెడ్డి



యాలాల్, మేజర్ న్యూస్:(నవంబర్ 22):మండలం హాజీపూర్‌కు చెందిన బండప్ప లక్ష్మీ దంపతుల కుమార్తెలు భవాని,శివలీల అనాథలుగా మారిన విషాదకర సంఘటన హృదయాన్ని కలిచివేస్తోంది.ఇటీవల జరిగిన చేవేళ్ల మండలం మీర్జాగూడ ఆర్టీసీ బస్సు ప్రమాదంలో వారి తల్లిదండ్రులు విషాదకరంగా మరణించడం ఎంతో బాధాకరం.ఈ ఘటన గ్రామాన్ని, ప్రాంతాన్ని దుఃఖంలో ముంచెత్తింది,భవాని, శివలీలలను వారి ఇంటిలో కలిసి పరామర్శించి,వారి పరిస్థితిని తెలుసుకున్నారు.ఈ కష్టసమయంలో అన్ని విధాలుగా సహాయం అందిస్తానని ఆర్బిఓఎల్ సీఈవో బుయ్యాని శ్రీనివాస్ రెడ్డి వారికి భరోసా ఇచ్చారు. కుటుంబాన్ని కోల్పోయిన ఈ చిన్నారుల భవిష్యత్తు కోసం, చదువు కోసం,అవసరమైన సహాయం, అండదండలు అందించడానికి తాను ఎల్లవేళల ముందుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హాజీపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ....

● మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ ధ్యేయం

● నాణ్యమైన చీరలతో ఆడపడుచులకు గౌరవం లితాండూరు బుయ్యని మనోహర్ రెడ్డి





**యాలాల్ ,మేజర్ న్యూస్ (నవంబర్ 22):** మండల కేంద్రంలో మండలానికి చెందిన 31 మంది లబ్ధిదారులకు రూ.31,03,596/- విలువ గల కల్యాణలక్ష్మీ,షాదీముబారక్ చెక్కులను తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి ,షాదీముబారక్ వరం అన్నారు.నిరుపేద కుటుంబాల ఆడబిడ్డలకు ప్రభుత్వం అందించే కళ్యాణ లక్ష్మి పథకం వరం అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం,సీఎం రేవంత్ రెడ్డి మహిళ శక్తి, ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు, గృహజ్యోతి వంటి తదితర సంక్షేమా పథకాల్లో మహిళలకు ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు.మహిళ సంఘాల ద్వారా కోటి మందిని కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు.అనంతరం ఇందిరా మహిళా శక్తి మహిళల సమైక్య ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరలను ప తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటీ చేర్మెన్ బాల్ రెడ్డి ,యాలాల పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి,అక్బర్ బాబా, అమ్మ తప్ప, ఏపీఎం శ్రీనివాస్ మహిళా సమైక్య అధ్యక్షులు అధికారులు, ప్రజాప్రతి నిధులు, నాయకులు,మహిళలు ఉన్నారు.

# మీర్జాగూడ ఆర్టీసీ బస్సు ప్రమాదంలో అనాథలైన చిన్నారులకు అండగా నిలిచిన హాజీపూర్ గ్రామస్తులు యువకులు మాజీ సర్పంచ్ శ్రీనివాస్

● చిన్నారులకు రూ.20,000 ఆర్థిక సాయం చేసిన యువకులు



యాలాల్, మేజర్ న్యూస్:(నవంబర్ 22) :

మండలం హాజీపూర్‌కు చెందిన బండప్ప లక్ష్మీ దంపతుల కుమార్తెలు భవాని,శివలీల అనాథలుగా మారిన విషాదకర సంఘటన హృదయాన్ని కలిచివేస్తోంది. చేవేళ్ల మండలం మీర్జాగూడ ఆర్టీసీ బస్సు ప్రమాదంలో వారి తల్లిదండ్రులు విషాదకరంగా మరణించడం ఎంతో బాధాకరం.ఈ ఘటన హాజీపూర్ గ్రామాన్ని,ప్రాంతాన్ని దుఃఖంలో ముంచెత్తింది,భవాని,శివలీలకు హాజీపూర్ గ్రామస్తులు యువకులు ముందుకు వచ్చి చిన్నారులకు రూ.20,000 ఆర్థిక సాయం చేసిన యువకులు వారి ఇంటిలో కలిసి పరామర్శించి,వారి పరిస్థితిని తెలుసుకున్నారు.ఈ కష్టసమయంలో అన్ని విధాలుగా అండగా ఉంటామని గ్రామస్తులు వారికి భరోసా ఇచ్చారు.ఏ సహాయం కావాలన్నా ముందుంటానని హాజీపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హాజీపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్, గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# లాటరీ పద్ధతిలో రిజర్వేషన్ల కేటాయింపు....





వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 22):వికారాబాద్ జిల్లాలోని 594 గ్రామపంచాయతీలకు గాను రిజర్వేషన్ల ప్రక్రియకు అనుగుణంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో లాటరీ ద్వారా సీట్లను కేటాయించడం జరిగింది. తాండూర్ డివిజన్‌లో 8 మండలాలల్లో 262 గ్రామ పంచాయతీలకు కేటాయింపులు చేయగా, వికారాబాద్ డివిజన్‌కు సంబంధించి 12 మండలాల్లో 332 గ్రామపంచాయతీలకు లాటరీ ద్వారా సీట్ల కేటాయింపు చేయడం జరిగింది. రిజర్వేషన్ల ప్రక్రియకు అనుగుణంగా జిల్లా అదనపు కలెక్టర్ ఎం.సుధీర్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, ఆర్డిఓ వాసు చంద్ర, డిపిఓ జయసుధలు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో లాటరీ విధానం ద్వారా సీట్ల కేటాయింపులు చేయడం జరిగింది.

# ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను కలిగి ఉండాలి

## – ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**కొందుర్గు, మేజర్‌న్యూస్(నవంబర్ 22):** ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను కలిగి ఉండాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే , ప్రభుత్వ రంగ సంస్థల చైర్మెన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని అయోధ్యాపూర్‌తాండాలో శ్రీ అభయ అంజనేయ స్వామి నూతన దేవాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. నూతన దేవాలయంలో ప్రతిష్టించే విగ్రహాలకు పూజలు నిర్వహించారు. మాజీ వైస్ ఎంపిపి మంగులాల్‌నాయక్ మాట్లాడుతూ శ్రీరంగాపూర్ చౌరస్తా నుంచి చిన్న ఎల్కిచర్ల మీదుగా తమ తమ తాండా వరకు ఉన్న బీటి రోడ్డు మధ్యలో గుంతల పడడంతో, తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, కొందుర్గు మండలంలో ఒకే ఒక్క గిరిజన తాండా అయోధ్యాపూర్ తాండా మాత్రమేనని, ఈ తాండాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ అయోధ్యాపూర్‌తాండాను తాను గతంలో సందర్శించడం జరిగిందని, గత 10 సంవత్సరాల్లో తాండాను అభివృద్ధి చేయలేదని, తమ కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, అయోధ్యాపూర్‌తాండను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే హామి ఇచ్చారు. దేవాలయం ఆవరణలో హోమాన్ని నిర్వహించారు. దేవాలయ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ 25వేల రూపాయలను అందజేశారు. ఎమ్మెల్యేను తాండావాసులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి మంగులాల్ నాయక్, రవి నాయక్, గోపాల్ నాయక్, లింబ్యా నాయక్, గోబ్రు నాయక్, తావు నాయక్, శశినాయక్, సునిల్, శ్రీకాంత్, సురేష్, నర్సింలు నాయక్, అరుణ్, శంకర్, రెడ్యానాయక్, అనిల్, సత్తి నాయక్, గణేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు ఎ కృష్ణారెడ్డి, నాయకులు కావలి యాదయ్య, బి పెంటయ్య, బి మాణయ్య, బి నరేందర్, పురుషోత్తంరెడ్డి, చేవెళ్ల కృష్ణయ్య, ఈ హరిశంకర్, జిబి కృష్ణ, చంద్రశేఖర్, జంగయ్య, కెకె కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతర గీతం దేశప్రజల్లో ఐక్యత, స్ఫూర్తిని నింపింది

● నందిగామ, చేగూర్ ఉన్నత పాఠశాలల్లో ఘనంగా వందేమాతర గీతం వేడుకలు ● ముఖ్య అతిధులుగా హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్‌గౌడ్, బిజెపి మండలాధ్యక్షులు వడ్ల అరవింద్‌చారి, నాయకులు

● 150 యేండ్లు పూర్తయిన వందేమాతర గీతం విశిష్టతను వివరించిన బిజెపి నేతలు




నందిగామ, మేజర్‌న్యూస్ (నవంబర్ 22): ఆంగ్లేయుల పాలనలో దేశప్రజల్లో ఐక్యత, స్ఫూర్తిని నింపిన స్ఫూర్తిదాయక మంత్రం వందేమాతర గీతమని బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లి అశోక్‌గౌడ్, బిజెపి మండలాధ్యక్షులు వడ్ల అరవింద్‌చారిలు అన్నారు. ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకంగా ఎంతో మంది మహనీయులు స్వాతంత్ర పోరాటంలో వందేమాతరం అని నినదించి ప్రాణ త్యాగాలు చేశారని వారు గుర్తు చేశారు. నందిగామ మండల పరిధిలోని చేగూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం వందేమాతర గీతం 150 యేండ్లు పూర్తిచేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్‌గౌడ్, అన్నారం రాజు, బిజెపి మండలాధ్యక్షులు వడ్ల అరవింద్‌చారి, నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా దేశ ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వ నిర్ణయంతో దేశవ్యాప్తంగా ప్రతి పాఠశాల, కళాశాలలతో పాటు ముఖ్య కూడలిలో వందేమాతరం కార్యక్రమం చేపట్టి వందేమాతరం ద్వారా ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు , మండల ఉపాధ్యక్షులు జంగయ్య, బూత్ కమిటీ అధ్యక్షులు ప్రభాకర్, సత్యం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బిజెపి మండల అధ్యక్షులు వడ్ల అరవింద్‌చారి ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక వందేమాతరం కార్యక్రమా నికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర కిసాన్‌మోర్చా అధ్యక్షులు బస్వ లక్ష్మీనర్సయ్య , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లే అశోక్ గౌడ్, అముడపురం నర్సింహులు గౌడ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వందేమాతర గీతం స్ఫూర్తితో దేశ ప్రజలంతా ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బావండ్ల మాణిక్యం, కొత్తూరు మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు రణధీర్‌గౌడ్, నాయకులు ప్రభాకర్‌చారి, మల్లేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




### నాలాపై కబ్జాలను తొలగించి

# నాలాను కాపాడండి....



మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 22): శతాబ్దానికి పైగా చరిత్ర కలిగిన బుల్కాపూర్ నాలా రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం జన్వాడ, గోపాలపురం, మణికొండ వరకు మొత్తం 22 కిలోమీటర్ల విస్తీర్ణం క లిగి మూసి నదికి అనుసందానించబడిందని, అధికారులు సర్వే ప్రకారం ముఖ్యమైన నాలా చాలా చోట్ల కబ్జాకు గురైందని దాన్ని పరిరక్షించుకోవాల్సిన భాద్యత మనపై ఉందని బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం దూళిపాళ అన్నారు. శనివారం మణికొండ మున్సిపల్‌లోని ప్రజలకు చైతన్య పరచాలనే సదుద్దేశ్యంతో బుల్కాపూర్ నాలా పరివాహక ప్రాంతంలోని నాలాను పరిరక్షించాలని బిఆర్ ఎస్ నాయకులు మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. వర్షాకాలంలో నాలా పోంగి పోర్లి స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కుంబగళ్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్‌రెడ్డి, అందె లక్ష్మణ్‌రావు, యాలల కిరణ్, భాను చందర్, మహమ్మద్ ఆరిఫ్, సుమనలిని, బొడ్డు శ్రీధర్, బిందు, రేఖ, సముద్రాల రమేష్, షకీలా రెడ్డి, శేఖర్ త దితరులు పాల్గొన్నారు.

### శ్రీశైలం హైవే రోడ్డుకు

# తాత్కాలిక మరమ్మత్తులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 22):శ్రీశైలం హైవే రోడ్డుకు మున్సిపల్ అధికారులు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టారు. జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీశైలం నేషనల్ హైవే రోడ్డు వర్షాల కారణంగా గుంతలగామారి, హైవే రోడ్డుపై ప్రజలు ప్రయాణం చేయాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రన్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, మహేశ్వ రం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి శుక్రవారం హైవే రోడ్డును పరిశీలించి, శాశ్వత రోడ్డు పనులు ప్రారంభం అయ్యేంతవరకు, తాత్కాలిక మరమ్మత్తులు చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే సూచనల మేరకు జల్ పల్లి మున్సిపాలిటీ కమిషనర్ బి వెంకట్రామ్ శనివారం మున్సిపల్ సిబ్బందితో శ్రీశైలం హైవే రోడ్డుకు తాత్కాలిక మరమ్మత్తుల పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. శ్రీశైలం హైవే రోడ్డులో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కోకుండా చర్యలు మరింత వేగవంతం చేయనున్నట్లు, త్వరలో శాశ్వత రోడ్డు పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌ను సన్మానించిన పెద్దపులి కృష్ణ



**గండిపేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 22)** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను శనివారం ఆయన కార్యాలయంలో సన్మానించిన గండిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్నె గండయ్య ముదిరాజ్, పెద్దపులి కృష్ణ లు. ఈ కార్యక్రమంలో మన్నె బిక్షపతి ముదిరాజ్, పెద్దపులి శంకర్, చిలుకూరి గణేష్, శ్రీనివాస్ గౌడ్, మన్నె నరేందర్, రామేశ్వరం స్వామి దాస్, బిజిలి నాగేష్, పసుల ఉపేందర్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఏ పథకం తీసుకోచ్చిన

# అతివలకు పెద్ద పీఠ

- రేషన్ కార్డు ఉన్న ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు
- కాంగ్రెస్ పాలనను ఆశిర్వదించండి
- మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి
- దేశంలో ఎక్కడ లేని విధంగా సన్న బియ్యం అందచేత
- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహేందర్‌రెడ్డి

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 22)**: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతురెడ్డి ఏ పథకం తీసుకోచ్చిన అతివలకు పెద్ద పీఠ వేయడం జరుగుతుందని ... తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి మహిళలకు ఇందిరమ్మ చీరలు అందచేయడం జరుగుతుందని ... మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ... దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణి చేయడం జరుగుతుందని ... కాంగ్రెస్ పాలనను ప్రతి ఒక్కరు ఆశిర్వదించాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. శనివారం పెద్దేముల్ మండల కేంద్రంలో మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సాధికాతరే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మహిళలు వ్యాపార పరంగా ముందుండాలన్నారు. ఆర్థిక పరిస్థితి బాగులేకున్న ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యాంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి మహిళలకు నాణ్యమైన చీరలు అందిచాలని ప్రభుత్వం సంకల్పించిదన్నారు. సీఎం రేవంతురెడ్డి ఏ పథకం తీసుకోచ్చిన అతివలకు పెద్ద పీఠం వేయడం జరుగుతుందని తెలిపారు. గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్ల పథకాల్లోను వారికే ప్రాదాన్యం ఇస్తున్నారని స్పష్టం చేవారు. మండల సమైఖ్య అధ్వర్యంలో డ్వాక్ర మహిళలకు కొనుగోలు కేంద్రాలు, పెట్రోల్ బంకులు కూడ అందచేయడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు రైతులకు రూ.23 వేల కోట్లు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు దోడ్డు బియ్యం పంపిణి చేస్తే కాంగ్రెస్ పాలనలో దేశంలో ఎక్కడ లేని విదంగా పేదలకు సన్న బియ్యం అందచేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యంత్రి రేవంతురెడ్డి అయిన తరువాత మొదటి సంతకం ఉచిత బస్సుపై చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరు ఆశిర్వదించాలని మహిళలకు కోరారు. గత ప్రభుత్వం చీరలు పంపిణి చేస్తే నాణ్యమైన చీరలు అందక రోడ్ల పై అంటిబెట్టారని, కాంగ్రెస్ ప్రభుత్వం నాణ్యమై చీరలు అందచేయాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి సిరిసిల్ల చేనేత వారితో చీరలు వేయించడం జరిగిందని తెలియచేశారు. ప్రతి మహిళలకు ఇందిరమ్మ చీరలు అందచేయడం జరుగుతుందని, అందని వారు ఎవరు ఇబ్బందులు పడవద్దని, ఆలస్యం అయిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ చీరలు అందచేయడం జరుగుతుందన్నారు. అదే విదంగా కోటపల్లి మండల ప్రజలకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అధికారులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రట్రి ధారిసింగ్, కోటపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఆంజయ్య, వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, మండల పత్ర్యేకాధికారి సత్యనారాయణ, తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్, ఎంపీడీఓ రతన్‌సింగ్, ఏపీఓ శివయ్య, మండల సమైఖ్య అధ్యక్షురాలు పావని, తాండూరు మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ జితేందర్‌రెడ్డి.జిల్లా యువ నాయకులు రుద్రారం మహిపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గోపాల్, మండల నాయకులు కృష్ణారెడ్డి, కోమ్ము గోపాల్‌రెడ్డి, ఎల్లారెడ్డి, నషీర్, శోభరాణి, ప్రవీన్‌కుమార్, రియాజ్, డీవై. నర్సిములు, ఎగ్భాల్, జైపాల్‌రెడ్డి, లాల్‌రెడ్డి , శంకర్‌తో పాటు మండల మహిళ సమైఖ్య సీసీలు లక్ష్మన్, బాల్‌రాజ్, వెంకటయ్య, మాణిక్‌రెడ్డి, ఆనంతయ్య, వీరప్ప, స్వప్న, మంజుల, నర్సమ్మ అకౌంటెడ్‌లు శ్రీను, లక్ష్మీతో పాటు తదితరులు పలు గ్రామాల మండల సమైఖ్య అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గోన్నారు.


పెద్దేముల్‌లో మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిని చేస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి


పాల్గోన్న మహిళలు

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు

### - మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సిములు యాదవ్

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (నవంబర్, 22):

అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సిములు యాదవ్ తెలిపారు. శనివారం మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పొన్నాల్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారురాలు వీరన్న గారి సుజాత గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సందర్భంగా నర్సిములు యాదవ్ మాట్లాడుతూ,..ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, ఇల్లు లేని అర్హులైన నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం స్వంత గృహాలు నిర్మించి అందజేస్తోందని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం గౌరవంగా జీవించేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, ప్రజా సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని నర్సిములు యాదవ్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి, అలియాబాద్%-%మూడు చింతలపల్లి మున్సిపాలిటీల కాంగ్రెస్ అధ్యక్షుడు



తుంకి రమేష్, దోసకాయల వెంకటేశ్, ఏఎంసీ డైరెక్టర్ తుంకి బిక్షపతి, శంకర్ గౌడ్, పొన్నాల్ మాజీ ఉపసర్పంచ్ గడ్డం రమేష్, లక్ష్మాపూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కటికల గోపీ, మర్యాల వీరేశం గుప్తా, నర్సింగ్ రావు, జయల పాండు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు కృషి...

- బోడుప్పల్ 5వ డివిజన్లో నూతన సిసి రోడ్డు పనులు ప్రారంభం...
- పనులను పర్యవేక్షించిన మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి



**మేడిపల్లి ,మేజర్ న్యూస్ (నవంబర్ 22):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ పరిధిలోని భీమ్ రెడ్డి నగర్ కాలనీ శివాలయం రోడ్డులో నూతన సిసి రోడ్ పనులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి పాల్గొని పనులను పర్యవేక్షించారు. డివిజన్ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని, రాబోయే వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా నూతన సీసీ రోడ్డు పనులు ప్రారంభించామని అన్నారు, నాణ్యతలో రాజీ పడకుండా త్వరగా పనులు పూర్తిచేయాలని సదరు కాంట్రాక్టర్ కి సింగిరెడ్డి పద్మా రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పబ్బు సత్యనారాయణ, నాయకులు రాములు తదితరులు పాల్గొన్నారు.

### రైతులు కొనుగోలు కేంద్రాలను

## సద్వినియోగించుకోవాలి



చౌడాపూర్,మేజర్ న్యూస్ (నవంబర్ 22):

చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని బొర్ర హెమ్యా నాయక్ తాండ గ్రామంలో పి ఏ సి ఎస్ సొసైటీ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగపరచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ నాయకులు శివరాం నాయక్,గోవింద నాయక్,నరసింహ నాయక్,లావడ్యా శ్రీను నాయక్,తుకారాం నాయక్,బక్క రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ జె టెన్నిస్ మెన్స్ డబుల్ విజేతలు శ్యాంసుందర్ అనిల్ రెడ్డి....



మేడిపల్లి ,మేజర్ న్యూస్ (నవంబర్ 22):

పీర్జాదిగూడ నగర పరిధిలోని ఎస్ జె టెన్నిస్ అకాడమీ నిర్వాహకులు కొప్పుల సందీప్ రెడ్డి జగన్నాథం ఆధ్వర్యంలో శనివారం డబుల్ టెన్నిస్ టోర్నమెంట్ ను నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో16 మంది క్రీడాకారులు పాల్గొనగా మొదటి విజేతలుగా ఆడెపు శ్యాంసుందర్,నాగిరెడ్డి,అనిల్ రెడ్డి రెండో విజేతలుగా రామ్ మనోజ్ చిర్ర శ్రీధర్ రెడ్డిలు నిలిచారు. ఈ సందర్భంగా టెన్నిస్ అకాడమీ నిర్వాహకుడు సందీప్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసం తోపాటు ఆరోగ్యవంతులుగా ఉండడానికి దోహదపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో టెన్నిస్ క్రీడాకారులు ఎంవి అప్పలచార్యులు, రాజారత్నం,చంద్రకాంత్ రెడ్డి ,వెంకన్న, హనుమంతరావు, మహేష్ రెడ్డి, అభిషేక్, సాయి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనుకకు తీసుకోవాలి

కందుకూరు, మేజర్ న్యూస్ (నవంబరు 23):
కార్మిక హక్కులను హరించే 4 లేబర్ కోడ్ ల అమలు కు కేంద్ర బిజెపి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది ఇచ్చిన నోటిఫికేషన్ వెనుకకు తీసుకోవాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం కందుకూరు మండల కేంద్రంలో సిఐటియు మండల నాయకులు రాయికంటి శేఖర్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు మండల కన్వీనర్ బుడ్డీరపు శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ... కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల మూలంగా కార్మికులకు తీవ్ర నష్టం కలుగుతున్నదని అన్నారు.తెలంగాణ ప్రభుత్వంతో పాటు కొన్ని రాష్ట్రాలలో 10 గంటల పనిని చేయిస్తున్నారని, రాత్రి సమయంలో మహిళలు పనిచేసే విధంగా జీవోలు తీసుకొచ్చారని పేర్కొన్నారు. అనేక కుంటుసాకులతో యూనియన్లు రద్దు చేయడమే కాకుండా కొత్త యూనియన్లు రిజిస్ట్రేషన్ కఠినతరం చేస్తున్నది అని అన్నారు. పారిశ్రామిక సంబంధాలు కోడ్ అమలు అయితే 300 మంది లోపు పనిచేసే కంపెనీలలో ప్రభుత్వం అనుమతి లేకుండానే యజమానులు కార్మికులను తొలగించడానికి



అవకాశం కేంద్ర ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. ఎన్నో పోరాటాలతోటి కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యం పిఎఫ్ సౌకర్యం పోరాడి తెచ్చుకుంటే స్కీమ్ వర్కర్ రాగా పనిచేస్తున్న కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యం ఈ కోడ్ లో ఆవకాశం లేకుండా చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీ కార్మికులకు' ఆశా, గ్రామపంచాయతీ, మధ్యాహ్న భోజన, ఫీల్ అసిస్టెంట్లకు, మిషన్ భగీరథ కార్మికులు, పారిశ్రామిక కంపెనీలలో పనిచేసే కార్మికులకు కనీస వేతనం 26 వేల డిమాండ్ ను పట్టించుకోకపోగా కార్మిక హక్కులను కాలరాస్తున్నారని తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ ల అమలులో నోటిఫికేషన్ తీసుకొచ్చింది ఇచ్చిన నోటిఫికేషన్ వెంటనే ఉపసంహరించుకోవాలి లేకుంటే కార్మికులందరినీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కుమార్, సిఐటియు నాయకులు రవికుమార్, ఎం నరసింహ, ఎస్ రాములు, యుసాయిలు, పోల్కం శ్రీరాములు, అంజయ్య, ఆశా కార్మికురాలు శ్రీలత, జయసుధ, గ్రామపంచాయతీ కార్మికులు యాదమ్మ, మధ్యాహ్న భోజన కార్మికులు శ్రీనివాస్, అంగన్వాడి ఆయమ్మ మల్లమ్మ, సురేష్, నరసింహ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు అన్నదాన ప్రభువు: నాగుల నరేందర్





**గండిపేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 22)**
అయ్యప్ప స్వాములకు అన్నదాన ప్రభువుగా ఉంటూ వారి ఆకలిని తీరుస్తున్న బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ ప్రతినిధి నాగుల నరేందర్. ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో అయ్యప్ప స్వామి మాల వేసుకుని అత్యంత భక్తి శ్రద్ధలతో దీక్షను చేస్తుంటారు. దీక్ష చేసే స్వాములు ఒకే పూట భోజనం చేయాలి. అది కూడా అయ్యప్ప పూజలో కానీ ఎవరైనా అయ్యప్ప స్వాములు వండిన భోజనం మాత్రమే చేయాలి అని నియమాలు పాటించాలి. అయ్యప్ప దీక్షాదారులు ఉద్యోగ, వ్యాపార రీత్యా బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ వచ్చేవారికి. ఇక్కడ భిక్ష చేసే సదుపాయం లేకపోవడంతో చాలామంది ఉపవాసాలు ఉన్న రోజులు ఉన్నాయి. వారందరిని చూసి చలించిన నాగుల నరేందర్ బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మధ్యాహ్నం స్వాములకు భిక్ష ఏర్పాటు చేయాలని అనుకున్నారు. అలా తీసుకున్న మంచి నిర్ణయంతో ప్రతినిత్యం 500 నుండి 600 మంది అయ్యప్ప స్వాములకు గత నాలుగు సంవత్సరాలుగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నారు. నాగుల నరేందర్ చేసే అన్నదానంలో అయ్యప్ప స్వాములకు నాణ్యమైన సాత్వికమైన భోజనాన్ని పెట్టడం విశేషం! చుట్టుపక్కల ప్రాంతాల స్వాములు భిక్ష చేస్తే ఇక్కడే చేయాలని అనుకుంటూ. అన్నదాత సుఖీభవ అని ఆశీర్వదిస్తున్నారు. ఈ సందర్భంగా నాగుల నరేందర్ మాట్లాడుతూ అయ్యప్ప స్వాములు ప్రతినిత్యం సకాలంలో భోజనం చేసే ఏర్పాటును కల్పిస్తున్నామని అన్నారు. స్వాములకు నాణ్యమైన సాత్వికమైన భోజనాన్ని అందిస్తూ వారి సమయాన్ని వృథా కాకుండా చూస్తున్నామని వెల్లడించారు. ఈ అన్నదాన కార్యక్రమం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పిరంచెరువు దాసాంజనేయ స్వామి దేవాలయంలో నవంబర్ 21 నుండి డిసెంబర్ 41 వరకు నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**30 వేల రూపాయలు అందించిన మాజీ జడ్పిటిసి బొక్క జంగారెడ్డి**



కందుకూరు, మేజర్ న్యూస్ (నవంబరు 22): గుండెపోటుతో మరణించిన వ్యక్తికి మాజీ జడ్పిటిసి బొక్క జంగారెడ్డి ఆర్థిక సహాయం అందించారు. కందుకూరు గ్రామానికి చెందిన యూసుఫ్ (36) అనే వ్యక్తి పని నిమిత్తం కోసం తుమ్మలూరు మాక్ ప్రాజెక్టులో రోజు కూలి పని కోసం వెళ్లిన వ్యక్తి పనిచేస్తున్న స్థలంలో అకస్మాత్తుగా హార్ట్ ఎటాక్ వచ్చి సొమ్మసిల్లిపోయాడు. వెంటనే చుట్టుపక్కల వారు గమనించి చూస్తుండగానే కింద పడిపోయిన యూసూఫ్ ను వెంటనే ఆసుపత్రికి తరలించగా మార్గ మధ్యలోనే గుండె నొప్పితో మరణించారని డాక్టర్లు నిర్ధారించారు. కుటుంబ సభ్యులు లోకసంద్రంలో మునిగిపోయారు. మ్యాకు ప్రాజెక్టులో ఉంటున్న కందుకూరు మండలం మాజీ జడ్పిటిసి బొక్క జంగారెడ్డి సమాచారం అందించగా వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. అంత్యక్రియలకు సంస్కారాలకు 30 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని బంధువుల సమక్షంలో అందించాడు. నిరుపేద కుటుంబానికి చెందిన యూసూఫ్ కు ఇద్దరు కూతుళ్లు ఒక కుమారుడు ఉన్నాడని బొక్క జంగారెడ్డి మ్యాక్ ప్రాజెక్ట్ ఎండికి సమాచారం అందించగా వారి కుటుంబానికి కంపెనీ తరఫున రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కందుకూరు గ్రామ వాసులు ఉన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

● ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 22) బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చెప్పారు. శనివారం పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఆవరణలో బాల్య వివాహాల నిర్మూలన అవగాహన ప్రచార రథాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాల తో ఎన్నో అనర్థాలు వస్తాయని వాటిపై అవగాహన కల్పించేందుకు ప్రచార రథం దోహదపడుతుందని ఆయన వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు మేజర్ లు అయ్యాకే వివాహాలు చేయాలని సూచించారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. కార్యక్రమాలలో సిడిపిఓ శాంతి రేఖ, మున్సిపల్ కమిషనర్ శంకర్, డిప్యూటీ తహసిల్దార్ వినోద్, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ అనిత, శ్రీలత, సిబ్బంది, దేవేందర్ మొహినుద్దీన్, కార్యాలయ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి మెరిట్ స్కాలర్షిప్ అందుకోవాలి



**ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 22)** నేషనల్ మెయిన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ టెస్టులో పాల్గొన్న ప్రతి విద్యార్థి అత్యంత ప్రతిభ కనబరిచి స్కాలర్షిప్ పొందాలని ప్రముఖ సంఘసేవకుడు, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకుడు పాపిశెట్టి రాము సూచించారు. శనివారం ఆమనగల్లు పట్టణంలోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు యూత్ ఫర్ సేవా ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ ను ఆయన అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం రామలక్ష్మి, ఉపాధ్యాయులు, యూత్ ఫర్ సేవ సభ్యులు శ్రీను నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బండ్లగూడ చౌరస్తా నుండి కిస్మత్పూర్ వరకు 100 ఫీట్ల రోడ్డు వెడల్పు పనులను వెంటనే ప్రారంభించాలి



గండిపేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 22) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బండ్లగూడ చౌరస్తా నుండి కిస్మత్పూర్ వరకు 100 ఫీట్ల రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని శనివారం స్థానికులు కమిషనర్ శరత్ చంద్ర కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ ఆర్ డి సి అధికారులు బండ్లగూడ సర్కిల్ నుండి కిస్మత్పూర్ గ్రామం వరకు 100 ఫీట్ల రోడ్డు కు నిధులు మంజూరు చేసినప్పటికీ ఆ పనులు ఇంతవరకు ప్రారంభం కాలేదని అన్నారు. రోడ్డు వెడల్పు చేయడానికి మార్కింగ్ ను సైతం చేశారన్నారు. అయినప్పటికీ పనులు మొదలు కావడంలేదని అసహనం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో రోడ్డు ఇరుకుగా ఉండటం వలన ప్రతినిత్యం ట్రాఫిక్ వలయంలో స్థానికులు చిక్కుకొని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధ ప్రాతిపదికన 100 ఫీట్ల రోడ్డు వెడల్పు పనులను ప్రారంభించాలని కమిషనర్ ను కోరమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవీన్ ముదిరాజ్, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు గాజుల చంద్రశేఖర్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలువాలన్నదే ప్రభుత్వం సంకల్పం...

- మహిళల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది
- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి
- మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ





**తాండూర్ రూరల్,మేజర్ న్యూస్ (నవంబర్ 22)** :మహిళల అభివృద్ధికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని, మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు.శనివారం మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఐకెపి అధికారి బాలయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాండూరు ఎమ్మెల్యే బియ్యాని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మహిళలకు ఉద్దేశించిన అనేక పథకాలను ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్నదని మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించిందని తెలిపారు. గృహ జ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లు, సొంత ఇల్లు లేని మహిళలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేస్తున్నదని ఆయన వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులుగా ఎంపికైన మహిళా గ్రూప్ సభ్యులకు ఆ గ్రూపుల ద్వారా రెండు లక్షల రూపాయల మేరకు రుణ సదుపాయం కూడా కల్పిస్తున్నామని ఎమ్మెల్యే చెప్పారు. మహిళలు అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలువాలన్నదే ప్రభుత్వం సంకల్పమన్నారు. అందుకే మహిళలకు ఆర్థికాభివృద్ధికి, వారి ఉన్నతికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వంలో బతుకమ్మ చీరల పేరు పైన అందించే బతుకమ్మ చీరలను ఏ గుజరాత్ లోనో రాజస్థాన్లో కొనుగోలు చేసి నాన్న తల్లిని చీరలను అందించిందని తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం పాలనలో ఇందిరమ్మ చీరలు నాణ్యంతో పాటు సొంత రాష్ట్రంలోనే సిరిసిల్ల లో చీరలను ఉత్పత్తి చేయించిన సీఎం రేవంత్ రెడ్డి కే దక్కిందని అన్నారు.గత ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి ఆర్థికంగా ఎదుగుదలకు పెద్దపీట వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉత్తమ చంద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, ఉదయ్ భాస్కర్ రెడ్డి, అధికారులు ఎంపీడీవో విశ్వప్రసాద్, చిన్న శేఖర్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.



# పేదల ఇండ్ల కల నిజం అవుతుంది

- అర్హులందరికీ సొంత ఇల్లు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం
- టీపీసీసీ ఉపాధ్యక్షులు వజ్రేష్ యాదవ్



**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (నవంబర్, 22)**

పేద కుటుంబాల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ ముఖ్య ధ్యేయమని టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. శనివారం తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని హకీంపేట్ లో ఉల్లి మంజుల-శ్రావణ్ కుమార్ దంపతుల కు మంజూరైన రూ.5 లక్షలతో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. నూతన గృహం వద్ద రిబ్బన్ కట్ చేసి, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ... "ఇల్లులేని పేద కుటుంబాల కోసం ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తోంది. ప్రతి అర్హుడికి సురక్షిత మైన, గౌరవపూర్వకమైన నివాసం అందించడం ప్రజా ప్రభుత్వ లక్ష్యం" అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు యాదవ్, జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, హౌసింగ్ డీఈ అశోక్, హౌసింగ్ ఏఈ కమలాకర్, మున్సిపల్ మేనేజర్ శ్రావణ్ కుమార్, గుండ్లపోచంపల్లి-అలియాబాద్ మున్సిపాలిటీల కాంగ్రెస్ అధ్యక్షులు సాయిపేట్ శ్రీనివాస్, తుంకి రమేశ్, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యాప్మీ శంకర్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజబోయిన శ్రీనివాస్ యాదవ్, వజ్జల శేశాంత్, మహమ్మద్ జాఫర్, పారనంది కృష్ణ, పారనంది బాల్ రాజు, మాజీ సర్పంచ్ ఎద్దు నాగేశ్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుంకి బిక్షపతి, మాజీ ఉప సర్పంచ్ గడ్డం రమేశ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కత్తి రమేశ్, మున్సిపల్ కాంగ్రెస్ కార్యదర్శి తిగుళ్ల మురళి గౌడ్, కిసాన్ సెల్ అధ్యక్షులు పిన్నింటి ధర్మారెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి మోత్కుల మల్లేష్ యాదవ్, ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు టీఆర్ రవీందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి తిగుళ్ల దర్శన్ గౌడ్, సీనియర్ నాయకులు బిక్షపతి, గట్టు ప్రదీప్ కుమార్, నర్సింగ్ రావు, రామిడి శశిధర్ రెడ్డి, మిర్యాలకార్ సాయి కుమార్, నక్క మల్లేష్ గౌడ్, తాడెం శ్రీకాంత్, వినోద్, పసగట్ల శ్రీనివాస్ రెడ్డి, కేశవులు గార్లు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ సుచిత్రలో ఈ నెల 25న జాబ్ మేళా..

- నిరుద్యోగ యువతకు సువర్ణవకాశం
- సద్వినియోగం చేసుకోండి
- ఉపాధి కల్పన అధికారి రాధిక



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్, 22):** మేడ్చల్ జిల్లా ఉపాధి కల్పన శాఖ కార్యాలయం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతి, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 25వ తేదీ మంగళవారం ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు మేడ్చల్ జిల్లాలోని సుచిత్ర సర్కిల్ వద్ద ఉన్న సైట్స్ ఎడ్యుకేషన్, ఎస్ఎల్ సాహితి హైట్స్, రిలయన్స్ ట్రెండ్స్ పై అంతస్తు వద్ద జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిణి యం. రాధిక తెలిపారు. (Google Maps: https://maps.app.goo.gl/MgPHxV3XRh2aA7j26) ఈ మినీ జాబ్ ఫేర్ / ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహణకు సైట్స్ ఎడ్యుకేషన్ సంస్థ మేడ్చల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్‌తో కలిసి ముందుకొచ్చింది. నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగావకాశాలు, కెరీర్ మార్గదర్శకత, ప్లేస్‌మెంట్ సపోర్ట్ అందించే ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ అయిన సైట్స్ ఎడ్యుకేషనల్, యువత ఉపాధి కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ జాబ్ మేళాలో రూ.12,000 నుండి రూ.18,000 వరకు వేతనాలు లభించనున్నాయి. విద్యార్హతలు: 10వ తరగతి, ఐటీఐ, ఇంటర్ తరువాతి అభ్యర్థులు, డిగ్రీ గ్రాడ్యుయేట్లు ం ఉద్యోగం లేదా కెరీర్ అభివృద్ధి కోరుకునే అభ్యర్థులు హాజరుకావచ్చు. అంచనా హాజరు: 50 నుండి 100 మంది ఉద్యోగార్థులు. ఈ సందర్భంగా ఆసక్తిగల అభ్యర్థులు ముందస్తుగా వివరాలు తెలుసుకోవడానికి ఫోన్. 95094 96998 / 73868 09422 / 98664 65024 నెంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ మేళా నిర్వహణలో భాగంగా సైట్స్ ఎడ్యుకేషన్ సంస్థ ప్రీ%-%స్క్రీనింగ్, వేదిక ఏర్పాట్లు, గ్రౌండ్ కో- ఆర్డినేషన్, ప్రచారం వంటి ఏర్పాట్లు చేపట్టనుంది. అదనంగా స్కిల్ ట్రైనింగ్, సర్టిఫికేషన్ ప్రోగ్రాములు, కమ్యూనికేషన్ మరియు ఎంప్లాయబిలిటీ స్కిల్స్ అంశాల్లో శిక్షణ అందించనుంది. ఈ జాబ్ ఫేర్ ద్వారా మరిన్ని ఉపాధి అవకాశాలను కల్పించేందుకు నేషనల్ కెరీర్ సర్వీస్ మరియు ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్ మేడ్చల్ తో భాగస్వామ్యం చేసేందుకు ఆసక్తి వ్యక్తం చేసింది. "ఈ మంచి అవకాశాన్ని యువత తప్పక సద్వినియోగం చేసుకోవాలి" అని జిల్లా ఉపాధి కల్పన అధికారిణి యం. రాధిక పిలుపునిచ్చారు.

## శ్రీ నేతాజీ విద్యాభవన్‌లో ఎల్లో డే



కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 22): కొడంగల్ పట్టణంలోని శ్రీ నేతాజీ విద్యాభవన్ పాఠశాలలో విద్యార్థులు శనివారం ఎల్లో డే (పసుపు దినోత్సవం)ను నిర్వహించారు. ఎల్లో డే గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. పసుపు పండ్లు, ఇతర పసుపు వస్తువుల గురించి వివరించారు. విద్యార్థులు పసుపు రంగు దుస్తులు ధరించి ఆటాపాటలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన యాలాల ఎంపీడీవోగా నాగసాయి శ్రీనిజ బాధ్యతల స్వీకరణ



**యాలాల మేజర్ న్యూస్: (నవంబర్ 22)** యాలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)గా నాగసాయి శ్రీనిజ శనివారం బాధ్యతలను చేపట్టారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రూప్-1 ఫలితాల్లో ఎంపీడీఓగా కొలువు సాధించిన నాగ సాయి శ్రీనిజను మండలానికి కేటాయిస్తూ.. ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు సత్వరమే అందేలా కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీవో ఆనంద్ రావు సిబ్బంది,కార్యదర్శులు ఎంపీడీవోను కలిసి అభినందనలు తెలిపారు.

# ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్యే చామకూరను సత్కరించిన శ్రీభూసమేత శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ ప్రముఖులు



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(నవంబర్, 22): బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీమంత్రి ఎమ్మెల్యే

### ఆలయ రజతోత్సవానికి ఆహ్వానం

చామకూర మల్లారెడ్డిని ఘటకేసర్ శ్రీభూసమేత శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ ప్రముఖులు కండువాతో సత్కరించారు. ఘట్కేసర్ మున్సిపాలిటీ బాలాజీనగర్‌లో కొలువైన శ్రీభూసమేత శ్రీవెంకటేశ్వర స్వామి వారి రజతోత్సవం సందర్భంగా ఈనెల 25 నుంచి 30వతేదీ వరకు బ్రహ్మోత్సవాలు ఘనంగా జరగనుంది. శ్రీమద్భగవద్గీతా భక్త సమాజ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీశ్రీశ్రీ సదానంద యోగీశ్వరుల (చింతపండు సంజీవయ్య) వారి ఆధ్వర్యాన జరగనున్న ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ కమిటీ ప్రముఖులు చింతపండు జ్ఞానేశ్వర్. ఏం.వెంకటేష్, బీ.నగేష్ కుమార్, ఆర్.లక్ష్మణరెడ్డి, ఏం.హరగోపాల్, కోవ రాంమోహన్, ఏం.రాజకుమార్, మున్నూరుకాపు రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసాల వెంకటేశ్వర్లు, ఎఫ్ ఎస్ సి ఎస్



డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి, సంఘం ప్రముఖులు ఇసంపల్లి వెంకన్న,బోరిగం విజయ్ తదితరులు ఎంపీ రవిచంద్ర, ఎమ్మెల్యే మల్లారెడ్డి ని శుక్రవారం సాయంత్రం కలిసి కండువాతో సత్కరించి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు.



# రైల్వే-తపాలా భూసమస్యలు వెంటనే పరిష్కరించాలి

### ... క్షేత్రస్థాయి పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలి : కలెక్టర్ మను చౌదరి




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్, 22):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో రైల్వే, తపాలా శాఖలకు సంబంధించి ఉన్న భూసమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ (ఐఏఎస్), జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి, డీఆర్ఓ జెఎల్‌బీ హరిప్రియ, రైల్వే ఇంజనీరింగ్ అధికారులు, తపాలా శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,..భూసమస్యల కారణంగా పెండింగ్‌లో ఉన్న నిర్మాణాలు, విస్తరణ ప్రాజెక్టులపై పూర్తి స్థాయి నివేదిక రూపొందించాల్సిన అవసరాన్ని స్పష్టం చేశారు. తపాలా, రైల్వే శాఖలు సమర్పించిన భూ వివాద వివరాలను పరిశీలించి, అవసరమైన చర్యలు వేగంగా చేపడతామని తెలిపారు.

అలాగే భూభారతి, సాదా బైనామా, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల్లో తహసీల్దార్ల ఆన్‌లైన్ లాగిన్లలో పెండింగ్‌లో ఉన్నవాటిని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. కోర్టు కేసులకు సంబంధించిన వ్యవహారాల్లో పిటిషన్లు వేసి తప్పనిసరిగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ సబ్‌స్టేషన్ నిర్మాణానికి అవసరమైన స్థల కేటాయింపులో పూర్తిస్థాయి సహకారం అందించాలని తహసీల్దార్లను సూచించారు. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా కట్టుదిట్టంగా రక్షించాలని, సమస్యాత్మక కేసులను నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమీక్షలోడిప్యూటీ కలెక్టర్లు మోక్షిత, బరిరా ఫరీద్, ఆర్డీవోలు వెంకట ఉపేందర్ రెడ్డి, శ్యాం ప్రకాశ్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.




# శాంతి భద్రతలే తొలి ప్రాధాన్యం...

- మహిళా భద్రతకు ప్రత్యేక చర్యలు
- జిల్లా నూతన ఎస్పీ స్నేహ మెహ్రా
- వికారాబాద్ జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన స్నేహ మెహ్రా



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 21): వికారాబాద్ జిల్లా నూతన ఎస్పీ గా స్నేహ మెహ్రా శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఇది వరకు ఆమె హైదరాబాద్ సౌత్ జోన్ డీసీపీగా సమర్థవంతంగా నిర్వహించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఆమెకు సీనియర్ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం చార్జ్ తీసుకున్న సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...., జిల్లాలోని శాంతి భద్రతల పరిస్థితులను, గత చరిత్రను క్షుణ్ణంగా పరిశీలిస్తామని, అందుకు అనుగుణంగానే పోలీసు విధానాలలో (పోలిసింగ్ లో) అవసరమైన మార్పులు తీసుకురావడం జరుగుతుందని తెలియజేశారు. నేర నియంత్రణ (క్రైమ్ కంట్రోల్) తన ప్రధాన లక్ష్యమని, జిల్లాలో నేరాల సంఖ్యను గణనీయంగా తగ్గించడానికి ప్రత్యేక దృష్టి సారిస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని స్థానిక సమస్యలను తెలుసుకుని, వాటి నివారణకు తగిన చర్యలు తీసుకుంటామని, తద్వారా ప్రజలు మరింత ప్రశాంతంగా, భద్రతగా ఉండే వాతావరణాన్ని కల్పిస్తామని హామీ ఇచ్చారు. దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌లు, మరియు ఇటీవల పెరుగుతున్న సైబర్ నేరాల గురించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అంతేకాకుండా, మహిళలు, పిల్లల భద్రతకు, రక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని, సిబ్బంది సంక్షేమానికి కూడా తగిన చర్యలు తీసుకుంటూ, జిల్లా పోలీసు వ్యవస్థను మరింత పటిష్టం చేస్తానని ఎస్పీ స్నేహ మెహ్రా తెలియజేశారు.

# లేబర్ కోడ్ ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలి

- సీఐటీయూ మండల కన్వీనర్ పోచమోని కృష్ణ
- సీఐటీయూ ఆధ్వర్యంలో లేబర్ కోడ్ ఉత్తర్వుల ప్రతుల దగ్ధం



మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 22) : కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసిన లేబర్ కోడ్ ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని సీఐటీయూ మండల కన్వీనర్ పోచమోని కృష్ణ డిమాండ్ చేశారు. కార్మిక హక్కులను హరించే 4 లేబర్ కోడ్ల అమలుకు కేంద్ర బిజేపీ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు మండల కేంద్రంలో ఉత్తర్వుల ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పోచమోని కృష్ణ మాట్లాడుతూ.. పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడటానికి మాత్రమే బిజేపీ ప్రభుత్వం పని చేస్తున్నదని మరోసారి తేటతెల్లమైందని మండిపడ్డారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్పోరేట్ల ప్రయోజనం కోసం 4 లేబర్ కోడ్‌లను తెచ్చిందని ఆగ్రహించారు. బీహర్ ఎన్నికల అనంతరం నోటిఫై చేయడం ద్వారా తన కుటిలత్వాన్ని బయటపెట్టుకుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి గ్యార పాండు, మండల అద్యక్షులు భాస్కర్, నాయకులు కుమారస్వామి, మహేష్, మధ్యాహ్న భోజన కార్మికులు, అంగన్వాడీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమానస్థితిలో మహిళా మృతి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 22): అనుమానస్పందంగా ఓ మహిళా మృతి చెందిన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. ఎస్సై శిరీష తెలిపిన వివరాల ప్రకారం...మండల పరిధిలోని దేవరంపల్లి గ్రామానికి చెందిన అలుగారి సుమతమ్మ(66) గతంలో భర్త చనిపోవడంతో ఇంటి వద్ద ఉంటుంది. కొడుకు రాఘువేందర్‌రెడ్డి షాబాద్ మండలం నాగర్‌గూడ చౌరస్తాలో అద్దె ఇంట్లో ఉంటున్నాడు. కొడుకు నిత్యం గ్రామానికి వచ్చి వ్యవసాయం పనులు చేసుకొని తిరిగి వెళుతుంటాడు. శనివారం ఉదయం వ్యవసాయ పనుల నిమిత్తం ఇంట్లో ఉన్న టార్పాలిన్ల కోసం ఇంటికి వచ్చాడు. ఇంట్లోకి వెళ్లి చూడగా తల్లి అపస్మారక స్థితిలో పడి ఉంది. వెంటనే చుట్టు పక్కల వారికి సమాచారం ఇచ్చి చేవెళ్ల ప్రభుత్వ ఆసుప్రతికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసు, చెవి కమ్మలు కనిపించడకపోవడంతో సుమతమ్మ మృతిపై అనుమానం రావడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్సై సంఘటన స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. మృతురాలి సోదరుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# అనాథ వృద్ధున్ని ఆసుపత్రికి తరలించిన అధికారులు




**ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 22)** ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వెనుక హనుమాన్ ఆలయం వీధిలో ఇంటి గేటు ముందు నిస్సహాయ స్థితిలో ఉన్న అనాథ వృద్ధుని ఆదుకోండి అని ప్రచురితమైన సూర్య కథనానికి శనివారం మున్సిపల్ కమిషనర్ శంకర్ తో పాటు వైద్య సిబ్బంది స్పందించారు. గత కొన్ని రోజులుగా అక్కడే ఉంటూ చలికి వనికి పోతున్న వార్త కథనాన్ని తెలుసుకొన్న మున్సిపల్ కమిషనర్ శంకర్, వైద్యులు స్పందించి శనివారం వృద్ధున్ని మున్సిపల్, వైద్య సిబ్బంది సహకారంతో ఆమనగల్లు ఆసుపత్రికి తరలించారు. ఈ విషయంపై స్పందించాల్సిన పోలీసులు స్పందించ లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనంతరం ఆసుపత్రిలో వృద్ధునికి ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం కల్వకుర్తి ఆసుపత్రికి తరలించారు. విషయాన్ని సిడిపిఓ శాంతి రేఖకు సమాచారం అందించి వృద్ధుని వృద్ధాశ్రమానికి తరలించడమా, పోలీసుల సహకారంతో కుటుంబ సభ్యులకు అప్పగించే ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిషనర్ వివరించారు. కార్యక్రమంలో వైద్యులు, వైద్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఇందిరమ్మ చీరల పంపిణీ

**దోమ, మేజర్ న్యూస్ (నవంబర్ 21)ః**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీలో భాగంగా దోమ మండల కేంద్రం లో మహిళలకు ఇందిరమ్మ చీరలను ఎంపీడీవో గ్యామా, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి తో కలిసి శనివారం నాడు గ్రామపంచాయతీ ఆవరణ ముందు పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా అందరి ఆడపడుచులకు ఇస్తున్నటువంటి ఇందిరమ్మ ఏకరూప చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలోఎంపీడీఓ గ్యామా మాట్లాడుతూ ప్రభుత్వం ఆడపడుచుల అభివృద్ధి కోసం భాగంగా ఇంకాచాలా మునుముందు ఇంకా ఎన్నో కార్యక్రమాలనుచేపట్టడం జరుగుతుందని తెలియజేశారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలని వారు సూచించారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తోందని మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం




మరిన్ని కార్యక్రమాలు అన్నింటిని చేపడుతుందని తెలియజేశారు.ఏకరూప చీరలను ఏ విధంగా డిజైన్లు క్వాలిటీ ఉండాలని విషయాలను స్వయంగా మండల సమాఖ్య అధ్యక్షురాలు చీరలు తయారయ్యే చోటుకి వెళ్లి సందర్శించడం జరిగింది. అనే విషయాన్ని గుర్తుచేశారు.

ఈకార్యక్రమంలో ఉప తాహశీల్దార్ నర్సింలు, ఏపీఎం కే. శోభ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రమేష్ గౌడ్,మాజీ వైస్ఎంపీపీ బంగ్లా యాదయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాలిస్ శివకుమార్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ జాకటి వెంకటయ్య, చక్రధర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, జావేద్, గౌస్ మహిళా సంఘాల సభ్యులు, సెర్ప్ సిబ్బంది కాంగ్రెస్ పార్టీనాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థలను కొడంగల్‌లోనే ఏర్పాటు చేయాలి

● ఈ నెల 24న కొడంగల్ స్వచ్ఛంద బంద్‌ను జయప్రదం చేయాలి ● కొడంగల్ అభివృద్ధి, పరిరక్షణ ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు



కొడంగల్, మేజర్‌న్యూస్ ( నవంబరు 22): మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలను కొడంగల్‌నే ఏర్పాటు చేయాలని కొడంగల్ అభివృద్ధి, పరిరక్షణ ఐక్య కార్యాచరణ కమిటీ కో కన్వీనర్‌లు ఎరన్‌పల్లి శ్రీనివాస్, యు.రమేశ్‌బాబు, ఎస్‌ఎం.గౌసన్, మాసాని వెంకటయ్య అన్నారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ విద్యాసంస్థల తరలింపుకు నిరసనగా సోమవారం నిర్వహించే కొడంగల్ స్వచ్ఛంద బంద్ ప్రతీ ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కొడంగల్‌కు మంజూరైన మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలతో పాటు సైనిక్ స్కూల్, నవోదయ, అగ్నిమాపక కేంద్రం, ఏడీ, డీఈ కార్యాలయాలు, పాఠశాల భవనాలను కొడంగల్‌లో ఏర్పాటు చేసి ఎడ్యుకేషన్ హబ్‌గా ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో షాకీర్, శాంతికుమార్, కుప్పగిరి సాయిలు, అన్నారం సాయిలు, రవి తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మీ, షాదీముబారక్

**తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**



బషీరాబాద్ ,మేజర్ న్యూస్( నవంబర్ 22): మండల కేంద్రంలో, మండలానికి చెందిన 63 మంది లబ్ధిదారులకు రూ.63,07,308/- విలువ గల కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను తాండూరు ఎమ్మెల్యే బియ్యని మనోహర్ రెడ్డి పంపిణీ చేశారు.అనంతరం ఇందిరా మహిళా శక్తి ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలకు "ఇందిరమ్మ చీరలను" ఎమ్మెల్యే. బియ్యని మనోహర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు జానకి, డిపియం చిన్న శేఖర్, తహాశీల్దార్ షాహేద బేగం,ఎంపీడీఓ సంపత్ కుమార్, ఏపీఎం పద్మారావు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కలాల్ నర్సిములు గౌడ్,కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు శాంతి బాయి, మార్కెట్ కమిటీ చైర్మన్ జి.మాధవరెడ్డి,వైస్ చైర్మన్ చంద్ర నాయక్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ మహారాజ్,మాజీ మండల అధ్యక్షులు రాము నాయక్,మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# చెక్కు కోసం వచ్చి.... చక్కరొచ్చి పడిపోయిన వృద్ధ మహిళ

● కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో సొమ్మసిల్లి పడిన మహిళ ● పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు



బషీరాబాద్, మేజర్ న్యూస్( నవంబర్ 22) : బషీరాబాద్ మండల తాసిల్దార్ కార్యాలయం మహిళా సమైక్య ఆధ్వర్యంలో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ మరియు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. బషీరాబాద్ మండల కేంద్రానికి చెందిన కే.యశోద బాయ్ అనే మహిళ తన కూతురు వివాహం కళ్యాణ లక్ష్మి చెక్కు కోసం వచ్చిన ఆ మహిళ ఒక్కసారిగా కళ్ళు తిరిగి సొమ్మసిల్లి పడిపోయింది.అధికారులు, ప్రజాప్రతినిధులు నాయకులు ఎవరి కార్యక్రమానికి వారు వచ్చినట్టు తమకేమి సంబంధం లేనట్టుగా వ్యవహరించి కార్యక్రమం పూర్తిచేసుకుని వెళ్లిపోయారు.

# బషీరాబాద్ ఎంపీడీవోగా వి.సంపత్ కుమార్ బాధ్యతలు స్వీకరణ...



బషీరాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 22): బషీరాబాద్ మండల పరిషత్ కార్యాలయంలోశనివారం వి.సంపత్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.... ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందిస్తానని అన్నారు. మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు నాయకులు సహకరించాలని అన్నారు.

# ఆర్టీసీ బస్సును"ఢీకొన్న"లారీ... తృటిలో తప్పిన ప్రమాదం..

పూడూర్ మేజర్ న్యూస్, (నవంబర్ 22): వికారాబాద్ జిల్లా పూడూరు మండల పరిధిలోని రాకంచెర్ల ఇండస్ట్రియల్ పార్క్ సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది.స్థానికులు మరియు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పరిగి నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సును లారీ ఢీకొన్నట్లు తెలిపారు. లారీ బ్రేకులు పేల్ కావడంతోప్రమాదం జరిగినట్లు తెలిపారు.బస్సులో ప్రయాణిస్తున్న 30 మందిలో ఇద్దరికి గాయాలయ్యాయి. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన లారీని చెన్గోముల్ పోలీస్ స్టేషన్ కు తరలించి విచారణ చేపట్టినట్లు తెలిపారు

# ఎంపీడీవోను సన్మానించిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరేశం ముదిరాజ్



**యాలాల మేజర్ న్యూస్:(నవంబర్ 22)** మండల కేంద్రంలో నూతన ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన నాగసాయి శ్రీనిజను శనివారం స్థానిక నాయకులు, అధికారులు ఘనంగా సన్మానించి సాదర స్వాగతం పలికారు పూర్తిగా వెనుకబడిన మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు.సందర్భంగా నూతన ఎంపీడీవో శ్రీనిజ మాట్లాడుతూ... మండల అభివృద్ధికి తనవంతు పూర్తి సహకారం అందిస్తానని ఇందుకు మండల స్థాయి అధికారులు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ప్రజా ప్రతినిధులు,అధికార పార్టీ నాయకులు,కార్యాలయ సిబ్బంది సహకారం అందించాలని కోరారు ఎంపీడీవో కార్యాలయంలో యాలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అగ్గనూర్ వీరేశం ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాఘవేందర్ రెడ్డి రఫిక్ తదితరులు ఉన్నారు.

# నకిలీ పత్రాలతో రూ.20 లక్షల మోసం

● ఐదుగురిపై కేసు నమోదు: కీసర ఇన్స్పెక్టర్ ఆంజనేయులు ● ప్లాట్ పేరుతో నమ్మించి చీటింగ్
● కీసర ఎస్ఆర్ఓ వద్ద నాటకం బట్టబయలు

కీసర, మేజర్ న్యూస్ (నవంబర్, 22):

ప్లాట్ పేరుతో నమ్మబలికి రూ.20 లక్షలు మోసం చేసిన ఘటనపై కీసర పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. బాధితుడు మిట్టా రఘువీర్ (43), వ్యాపారి, సూరారం నివాసి ఫిర్యాదు మేరకు ఐదుగురిపై చీటింగ్ కేసు నమోదైందని ఇన్‌స్పెక్టర్ ఆర్కపల్లి ఆంజనేయులు శనివారం తెలిపారు. ఫిర్యాదు వివరాల ప్రకారం,.. తన స్నేహితుడు నవీన్ కుమార్ పరిచయం ద్వారా సంతోష్ కుమార్ అనే వ్యక్తి హరిదాస్‌పల్లి, మాల్కాపురం ప్రాంతంలోని సర్వే నంబర్ 136లో 101 గజాల ప్లాట్ ఉందని నమ్మబలికాడు. అక్కడ ఇప్పటికే గది కూడా ఉన్నట్లు చూపడంతో నమ్మి, రఘువీర్ రూ.5 లక్షలు అడ్వాన్స్‌గా చెల్లించి ఒప్పందం చేసుకున్నాడు. కొద్దిరోజుల అనంతరం అక్కడ పరిశీలించగా, గది తొలగించబడటం, భూమి ప్రభుత్వానికి చెందినదని తెలిసిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై ప్రశ్నించగా సంతోష్ క్షమాపణ చెప్పి, నాగారం ప్రాంతంలోని సర్వే నంబర్లు 575, 576, 578, 579, 582లో 300 గజాల మరో ప్లాట్ ఉందని, మొత్తం ధర రూ.45 లక్షలు అవుతుందని తెలిపాడు. లింక్ డాక్యుమెంట్ నం.1526/1981 చూపించి నమ్మబలికాడు. ఈ నేపథ్యంలో రఘువీర్, మహేష్, బాల్ రెడ్డి, దినకరణ్, నాని నర్సింహా సమక్షంలో మహేష్ బ్యాంక్ ఖాతాకు రూ.15 లక్షలు బదిలీ చేశారు. అనంతరం రిజిస్ట్రేషన్ కోసం కీసర ఎస్ఆర్ఓలో స్లాట్ కూడా బుక్ చేశారు. అయితే అక్కడికి వెళ్లినప్పుడు పత్రాలు నకిలీవని తెలిసి తాను మోసపోయినట్లు గ్రహించారు. నిందితులు బెదిరింపులకు కూడా దిగారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనపై క్రైమ్ నం: 862/2025 U/s 316(2), 318(4) బీఎన్ఎస్ ప్రకారం కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ ఆర్కపల్లి ఆంజనేయులు తెలిపారు. కేసు దర్యాప్తు బాధ్యతను సబ్ ఇన్‌స్పెక్టర్ బీ. నాగరాజు నిర్వహిస్తున్నారు.

# ఈ నెల 26న, దివ్యాంగుల క్రీడాపోటీలు..

**రామకృష్ణాపురం గ్రౌండ్‌లో ప్రత్యేక కార్యక్రమం: సంక్షేమాధికారి శారద**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్, 22):

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో దివ్యాంగుల కోసం క్రీడాపోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారిణి శారద తెలిపారు. పోటీలు నవంబర్ 26, 2025 (బుధవారం) ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు రామకృష్ణపురం ఫుట్‌బాల్ గ్రౌండ్, నేరేడ్‌మెట్ ఎక్స్ రోడ్ వద్ద నిర్వహించబడతాయి. ఈ పోటీలలో జూనియర్ విభాగం (10%-%17 సంవత్సరాలు) మరియు సీనియర్ విభాగం (18%-%54 సంవత్సరాలు) వయస్సు గల దివ్యాంగులు పాల్గొనవచ్చు. పోటీల విభాగాలుగా చెస్, క్యారమ్ బోర్డు, రన్నింగ్, జావెలిన్ త్రో, షాట్‌పుట్, వీల్‌చైర్ / సైకిల్ రేసింగ్ క్రీడలు ఉంటాయి. పోటీలలో పాల్గొనదలచిన దివ్యాంగులు స్థలంలోనే తమ పేర్లను నమోదు చేసుకుని క్రీడల్లో పాల్గొనవచ్చని తెలిపారు. పోటీల అనంతరం విజేతలకు బహుమతి ప్రదానోత్సవం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి శారద మాట్లాడుతూ,.."దివ్యాంగుల ప్రతిభను వెలికితీసి, వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఈ క్రీడా పోటీలు తోడ్పడతాయి. అందరూ ఈ అవకాశాన్ని తప్పక సద్వినియోగం చేసుకోవాలి" అని సూచించారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం
23 నవంబర్ 2025

# కొత్తబ్రాహ్మణపల్లి – అన్నెబోయిన్‌పల్లి మట్టిరోడ్డుకు మరమ్మత్తులు

● వర్షాలకు దెబ్బతిన్న రహదారిపై విపత్తు నిర్వాహణ పనులకై లక్ష రూపాయల నిధులు మంజూరు

● సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవచూపిన ఎమ్మెల్యే కసిరెడ్డి, నిధులు మంజూరుచేసిన జిల్లా కలెక్టర్‌కు గ్రామస్థుల కృతజ్ఞతలు : మండల మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 22):
మాడ్గుల మండలం కొత్తబ్రాహ్మణపల్లి నుండి అన్నెబోయిన్‌పల్లి గ్రామానికి రాకపోకలు సాగించే మట్టిరోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిని గోతులమయంగా మారింది. దీంతో మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, స్థానికులతో కలిసి సమస్యను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా వెంటనే స్పందించిన ఆయన రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు దెబ్బతిన్న మట్టిరోడ్డు సమస్యను వివరించినట్లు మరమ్మత్తులకు నిధులు మంజూరుకు సిఫారస్ చేసినట్లు మండల మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ విపత్తు నిర్వాహణ పనుల కింద లక్ష రూపాయల నిధులు మంజూరుచేయడంతో శనివారం మండల పంచాయతిరాజ్ ఇంజనీరింగ్‌శాఖ ఏఈ కృష్ణయ్య పర్యవేక్షణలో పంచాయతి కార్యదర్శి సాయి, స్థానికులతో కలిసి కొత్తబ్రాహ్మణపల్లిలోని కందుల మల్రెడ్డి నివాసం నుండి అన్నెబోయిన్‌పల్లి శివారు వరకు మొర్రంమట్టితో చదునుచేయించినట్లు జోజిరెడ్డి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ రెండు గ్రామాల మధ్య ప్రజలు, వాహనదారుల రాకపోకలకు ఇబ్బందిగా మారిన మట్టిరోడ్డు మరమ్మత్తుకు ప్రత్యేక చొరవచూపిన ఎమ్మెల్యే కసిరెడ్డికి, నిధులు మంజూరుచేసిన జిల్లా కలెక్టర్‌కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. మొర్రంమట్టితో చదునుచేయించే కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి సాయి, నాయకులు బొమ్ము నాగయ్య, కందుల మల్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప మహాపడిపూజకు భక్తులంతా తరలిరావాలి

● ఏఎంసి మాజీ చైర్మన్, మాజీ సర్పంచ్ బికెఆర్ దంపతులు, వివిధ శాఖల అధికారులకు మహాపడిపూజ ఆహ్వానపత్రికను అందజేసిన నిర్వాహకులు కాసుల వెంకటేష్






మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 22):మాడ్గుల మండలం కొల్కులపల్లి రామలింగేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మితమవుతున్న అయ్యప్ప దేవాలయం ఎదుట ఈనెల 24న అయ్యప్ప మహాపడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు బిజెపి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, బాలాజీ ఎలక్ట్రికల్స్ అండ్ క్రేన్ సర్వీసెస్ అధినేత కాసుల వెంకటేష్ తెలిపారు. బంధకవి రమణ గురుస్వామి మంత్రోచ్ఛరణల మధ్య సోమవారం ఉదయం 8-30గంటలకు ప్రారంభమయ్యే అయ్యప్ప మహాపడిపూజకు హాజరుకావాలని కోరుతూ శనివారం మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, కొల్కులపల్లి మాజీ సర్పంచ్ భట్టు అనురాధకిషన్‌రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నేత భట్టు ధర్మారెడ్డిలకు ఆహ్వానపత్రికలు అందజేసినట్లు కాసుల వివరించారు. అదేవిధంగా బిజెపి సీనియర్ నాయకులు మట్ట వెంకటేష్‌గౌడ్, గంగాపురం శ్రీశైలం, మండల ఉపాధ్యక్షులు ఎర్కలి కాటంగౌడ్, ఈర్లపల్లి మధు, , బిజెపి, బిజెపి మోర్చాల నాయకులతో కలిసి మాడ్గుల ఎస్.ఐ నాగరాజుగౌడ్, మండలంలోని వివిధ ప్రభుత్వశాఖల అధికారులను కలిసి ఆహ్వానపత్రికలు అందజేసి పడిపూజకు ఆహ్వానించడం జరిగిందని ఆయన వివరించారు. కొల్కులపల్లిలో వైభవంగా నిర్వహించనున్న అయ్యప్ప మహాపడిపూజకు మాడ్గుల మండలంలోని అన్ని గ్రామాల అయ్యప్ప మాలధారణ భక్తులతో పాటు శివమాలధారణ, హనుమాన్ మాలధారణ భక్తులు, ప్రజలందరు తరలివచ్చి విజయవంతం చేయాలని పడిపూజ నిర్వాహకులు కాసుల వెంకటేష్ కోరారు.

# మృతుని కుటంబానికి ఆర్థిక సహాయం



కేశంపేట, మేజర్‌న్యూస్ (నవంబర్ 22): కేశంపేట మండలం పాపిరెడ్డిగూడలో శనివారం ఆకస్మికంగా మృతి చెందిన ఈదులకంటి రాంచంద్రయ్య కుటుంబానికి మాజీ జడ్పిటిసి తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి రూ.5 వేల రూపాయలు స్థానిక నాయకుల ద్వారా ఆర్థిక సహాయం అందజేసి సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివయ్య, మాజీ ఉపసర్పంచ్ సుందరయ్య, నాయకులు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలు జమ్మకు ఏఎంసి మాజీ చైర్మన్, విజయడైరీ చైర్మన్ నివాళి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 22):
మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామపంచాయతి పరిధిలోని రాజీవ్‌నగర్ తాండకు చెందిన మేరావత్ జమ్మ వృధాప్యంతో శుక్రవారం రాత్రి మృతిచెందింది. ఈమేరకు విషయం తెలుసుకున్న మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, మాడ్గుల విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డిలు శనివారం ఉదయం రాజీవ్‌నగర్‌తాండకు చేరుకొని జమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబీకులను పరామర్శించి బికెఆర్ 3వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. నివాళులర్పించిన వారిలో వారి వెంట రాజీవ్‌నగర్‌తాండ కాంగ్రెస్ నాయకులు మేరావత్ రమేష్‌నాయక్, మున్న, మంగ్యానాయక్, రాజు నాయక్, తాండవాసులు తదితరులు ఉన్నారు.

# బైరాగి గూడ గ్రామంలో త్రీఫేస్ కరెంటు ఏర్పాటు చేయాలి : బుడత దశరథ్




గండిపేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 22) అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చెందుతున్న నార్సింగి ప్రాంతానికి కూతవేటు దూరంలో ఉన్న బైరాగి కూడా గ్రామంలో నేటికీ త్రీఫేస్ కరెంటు లేకపోవడం విద్యురమని ఎద్దేవా చేసిన బీఎస్పీ నాయకుడు బుడత దశరథ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో హైదరాబాద్ నగరం ఒకటని అన్నారు. అలాంటి ప్రాంతంలో ఉన్న బైరాగి గూడా గ్రామం కి ఇప్పటివరకు త్రీఫేస్ కరెంటు లేకపోవడం దారుణం అని మండిపడ్డారు. గొప్పలు చెప్పుకునే అధికారులకు ప్రజాప్రతినిధులకు ఇక్కడి పరిస్థితి కనిపించడం లేదా అని ప్రశ్నించారు?. బైరాగిగూడ గ్రామంలో త్రీఫేస్ కరెంటు ఏర్పాటు చేయాలని స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దృష్టికి తీసుకువెళ్లిన ఇంతవరకు స్పందించలేదని మండిపడ్డారు. విద్యుత్ శాఖ అధికారులు కూడా తమ ప్రాంతం పై వివక్ష చూపుతున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి బైరాగి కూడా గ్రామంలో త్రీఫేస్ కరెంటు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# రైతులు పండించిన ప్రతి గింజను కొంటాం

● సోసైటీ చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 22)ః
రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని చేవెళ్ల పీఏసీఎస్ చైర్మెన దేవర వెంకట్‌రెడ్డి అన్నారు.పీఏసీఎస్ ఆధ్వర్యంలో మార్క్‌ఫెడ్ మొక్కజొన్నలను కొనుగోలు చేస్తున్నందున శనివారం చేవెళ్ల మార్కెట్ యార్డులో రైతులు ఆరబోసిన మొక్కజొన్న గింజలను, కొనుగోలును పరిశీలించారు. రైతులతో ముచ్చటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైతు సంక్షేమం, అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చాయంతో పనిచేస్తుందన్నారు. మొక్కజొన్న క్వింటాల్‌కు రూ.2400 మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేస్తున్నట్లు, తేమశాతం 12లోపు ఒక ఎకరానికి 25క్వింటాళ్ల వరకు, ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని 25క్వింటాళ్ల మొక్కజొన్నలను తీసుకుంటామన్నారు. వారం రోజుల్లో రైతుల బ్యాంక్ ఖాతాలో నగదు జమ చేస్తామన్నారు. ఇప్పటికి వెయ్యి క్వింటాళ్ల వరకు మొక్కజొన్నలను కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతులకు గోనె సంచులు ఉచితంగా ఇస్తున్నట్లు వెల్లడించారు. పంట నమోదు చేసుకోని రైతుల మొక్కజొన్నలను కొనుగోలు చేసేలా వ్యవసాయాధికారులు కృషి చేయాలన్నారు. చాలా మంది రైతులు పంట నమోదు చేసుకోనివారే వస్తున్నారని, వారి పంటను కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# 'సంకల్ప్' తో శిశు మరణాల రేటు సింగిల్ డిజిట్ లక్ష్యం

**: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఉమా గౌరి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్, 22):

మాతా%-%శిశు ఆరోగ్య సేవల సామర్థ్యాన్ని పెంపొందిస్తూ, న్యునేటల్ మరణాల రేటును సింగిల్ డిజిట్ స్థాయికి తగ్గించడం 'సంకల్ప్' ప్రాజెక్ట్ ముఖ్య లక్ష్యమని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారిణి డా. సి. ఉమా గౌరి తెలిపారు. "సంకల్ప్ ం సింగిల్ డిజిట్ నీడోనేటల్ మార్టాలిటీ సాధన కోసం కార్యక్రమ అమలు మరియు మానిటరింగ్ బలోపేతం" పై జిల్లా స్థాయి వర్క్‌షాప్‌ను ఆమె అధ్యక్షతన మల్కాజగిరి ఏరియా హాస్పిటల్‌లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఆరోగ్య సేవల కోఆర్డినేటర్ డా. సునీత, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. రాధా సహాధ్యక్షులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ సీ. ఉమా గౌరి వర్క్‌షాప్‌లో మాట్లాడుతూ,.. మాతా%-%శిశు ఆరోగ్య సేవల అమలులో ఎదురవుతున్న సవాళ్లు, వ్యవస్థలో ఉన్న లోపాలను గుర్తించి పత్రబద్ధం చేసినట్లు తెలిపారు. 'సంకల్ప్' ప్రాజెక్ట్‌ను జిల్లాలో సమగ్రంగా అమలు చేయడం అత్యవసరమని, వైద్య సేవల నాణ్యతను నిరంతరం పర్యవేక్షించి ప్రజలకు మరింత చేరువ చేయాల్సిన అవసరాన్ని వివరించారు. జిల్లాలో మాతా, శిశు మరియు కిశోర ఆరోగ్యాన్ని మెరుగుపరచేందుకు చేపట్టిన కీలక చర్యలను వివరించారు. అత్యవసర వైద్య సేవల అందుబాటును పెంపొందించేందుకు 108 అంబులెన్స్ సేవలను బలోపేతం చేసి రిఫరల్ వ్యవస్థను మెరుగుపరచినట్లు తెలిపారు. గ్రామీణ స్థాయికి డోర్‌స్టెప్ హెల్త్ సర్వీసులను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. కిశోర బాలికల ఆరోగ్య ప్రొఫైలింగ్ నిర్వహించడం ద్వారా ముందుగా ప్రమాదాలను గుర్తించి తగిన వైద్య చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆశా కార్యకర్తల ద్వారా ఐఎఫ్ఏ మాత్రల పంపిణీ, వినియోగంపై పర్యవేక్షణను బలోపేతం చేశామని చెప్పారు. రోగుల సౌలభ్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రుల్లో హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేశామని, గర్భిణీ స్త్రీలకు అల్ట్రాసౌండ్ స్కానింగ్ అందుబాటు కల్పించి హై రిస్క్ కేసులను ముందుగానే గుర్తించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. జిల్లాలో శిశు మరణాలకు ప్రధాన కారణాలైన లో%-%బర్త్ వెయిట్, బర్త్ ఆస్ఫిక్షియా, న్యునేటల్ సెప్సిస్ సమస్యలను ప్రత్యేకంగా గుర్తించి నియంత్రణ చర్యలు చేపడుతున్నామన్నారు. లేబర్ రూమ్స్ మరియు ఎస్ఎన్సీయూ ల్లో పనిచేసే సిబ్బందికి ప్రత్యేక శిక్షణ మరియు సామర్థ్యాభివృద్ధి శిబిరాలు నిర్వహిస్తున్నామని, తక్కువ బరువుతో పుట్టిన శిశువులకు కంగారూ మదర్ కేర్ ను విస్తృతంగా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ముందస్తు ప్రసవాల సందర్భాల్లో యాంటినేటల్ కార్టికోస్టెరాయిడ్స్ వినియోగాన్ని పెంచి శిశు ప్రాణాలను రక్షిస్తున్నామని, అలాగే ఇన్‌ఫెక్షన్ ప్రివెన్షన్ కంట్రోల్ (ఐపీసీ) చర్యలను మరింత బలోపేతం చేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో డా. కౌశిక్ (జిల్లా టీకాకరణ అధికారి), డా. లింగమూర్తి (సూపరింటెండెంట్, సీహెచ్సీ ఘట్‌కేసర్), డా. గురుభార్గవ (సూపరింటెండెంట్, సీహెచ్సీ మేడ్చల్), డా. సంగీత్ (ఆర్ఎంఓ, ఏరియా హాస్పిటల్ మల్కాజగిరి), డా. శ్రీనివాస్ (ఇన్‌చార్జ్ పీడియాట్రిషన్, ఎస్ఎన్సీయూ) పాల్గొన్నారు.

# మహిళల భద్రత కోసం మౌనంగా ఉండకండి

## వెంటనే ఫిర్యాదు చేయండి : షీ టీం



**మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్, 22):**

మహిళలపై వేధింపులు, హింస, ఈవ్‌టీజింగ్, వెంటపడటం వంటి ఘటనలను భరించకుండా వెంటనే ఫిర్యాదు చేయాలని షీ టీం అధికారులు మహిళలకు సూచించారు. మెడిసిటీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో సైబరాబాద్ ఉమెన్ %డ% చిల్డ్రన్స్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో మహిళల భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టి. కృష్ణ ప్రసాద్ (అసిస్టెంట్ కమిషనర్), వై. హనుమాన్ గౌడ్ (ఇన్స్పెక్టర్), ఎస్. అనిత (సబ్‌ఇన్స్పెక్టర్), సైబరాబాద్ కమిషనరేట్ అధికారులు పాల్గొన్నారు. విద్యార్థినులు, మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ,... మహిళలు, పిల్లల భద్రత కోసం చట్టాలు ఎంత శక్తివంతంగా ఉన్నాయో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. సైబర్ క్రైమ్, హ్యూమన్ ట్రాఫికింగ్, బాల్య వివాహాలు, చిన్నారులపై హింస వంటి అంశాలపై పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.

హనుమాన్ గౌడ్ మాట్లాడుతూ,.. పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాలలో వేధింపులు జరిగినా భయపడకుండా షీ టీమ్స్‌ను సంప్రదించాలని, ఫిర్యాదు చేసిన వెంటనే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. దేవేంద్ర సింగ్ నేగీ (ప్రిన్సిపాల్), డా. శైలేంద్ర (వైస్ ప్రిన్సిపాల్), అధ్యాపకులు, మహిళా సిబ్బంది పాల్గొన్నారు.



# కన్నుల పండువగా అయ్యప్ప పడిపూజ

**అయ్యప్ప నామస్మరణంతో మార్మోగిన దత్తపీఠ క్షేత్రం**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 22)ః

చేవెళ్ల మున్సిపల్ పరిధి దామరిగిద్ద వార్డులోని దత్తాపీఠం క్షేత్రంలో శనివారం చేవెళ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మిట్ట వెంకట్‌రంగారెడ్డి ఆధ్వర్యంలో పాండుగురుస్వామి కరకమలములచే అయ్యప్ప మహాపడిపూజ కన్నులపండువగా జరిగింది. స్వామియే శరణం అయ్యప్పా.... శరణం శరణం అయప్పా.... స్వామి శరణం అయ్యప్పా అంటూ అయప్ప నామస్మారణతో దత్తాపీఠం క్షేత్రం మార్మోగింది. గణపతి పూజ, అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి 18పడి మెట్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజశేఖర్ భజన బృందంచే భక్తిగీతాలు అలపించారు. అయ్యప్ప స్వామి పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ అయ్యప్ప స్వామిని కీర్తిస్తూ మహాపడిపూజ జరిపి పడిని కాల్చారు. అనంతరం మిట్ట లతదేవి,వెంకట రంగారెడ్డిల ఆధ్వర్యంలో భక్తులకు, స్వాములకు, ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సున్నపు వసంతం, బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్ గడ్డమీది పెంటయ్యగౌడ్, బ్యాగరి రాములు, చేవెళ్ల అయ్యప్ప సన్నిదానం స్వాములు తదితరులు ఉన్నారు.



# దోమలో నేడు బీసీ అఖిలపక్ష సమావేశం



దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 22)ః నేడు దోమలో ఉదయం 11:00 గంటలకు తిరుమల తిరుపతి కళ్యాణ మండపంలో యందు సమావేశం చేయుటకు నిర్ణయించనైనదని దోమ మండలం బిసి సంఘాల అధ్యక్షులు మేకల గోవర్ధన్ తెలిపారు. ఈ యొక్క సమావేశమునకు దోమ మండలంలోని ప్రతి గ్రామం నుండి ప్రతి బీసీ కులాలు పార్టీలకు అతీతంగా తప్పకుండా హాజరు కావాలని తెలిపారు.

# జాతీయ రహదారి విస్తరణ పనులు వేగవంతం చేయాలి: ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



**మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్, 22):**

మేడ్చల్ పట్టణంలో కొనసాగుతున్న జాతీయ రహదారి విస్తరణ పనుల పురోగతిని మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి శనివారం పరిశీలించారు. స్థానిక నాయకులతో కలిసి రహదారి పనుల స్థితిగతులపై కాంట్రాక్టర్‌తో మాట్లాడి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,.. రోడ్డు విస్తరణ పనులు నిర్దేశిత కాలంలో పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని సూచించారు. పనుల సమయంలో వాహనదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన ప్రదేశాల్లో రేడియం సూచికలు, హెచ్చరిక బోర్డులు, డివైడర్లు ఏర్పాటు చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. రహదారి పనుల వద్ద భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ పట్టణ బీఆర్ఎస్ నాయకుడు భాస్కర్ యాదవ్, సీనియర్ నాయకులు రాజమల్లారెడ్డి, మేడ్చల్ మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు దయానంద యాదవ్, మాజీ కౌన్సిలర్ నాగరాజు, మాజీ కోఆప్షన్ మెంబర్ నవీన్, సుదర్శన్, శైలేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ మల్కాజిగిరి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా తోటకూర వజ్రేష్ యాదవ్

- కార్యకర్తలే పార్టీ బలం
- క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ జెండా ఎగురేస్తాం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్, 22):

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తోటకూర వజ్రేష్ యాదవ్‌ను ఏఐసీసీ నియమించింది. కొత్త అధ్యక్షుడి నియామకంతో జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల్లో ఆనందం వ్యక్తమైంది. వజ్రేష్ యాదవ్‌కు పార్టీ పెద్దలు అభినందనలు తెలిపారు. అధ్యక్ష పదవిని ప్రకటించిన అనంతరం తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ,..."కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తాను. కార్యకర్తలే పార్టీ బలం. అందరి సహకారంతో రాబోయే ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం" అని పేర్కొన్నారు. రాష్ట్రంతో పాటు జిల్లాలో పార్టీని బలపరచడానికి సమిష్టిగా పనిచేస్తామని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలను అప్పగించిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, పీసీసీ ఇన్‌ఛార్జ్‌లకు వజ్రేష్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు.

వజ్రేష్ నియామకంతో మేడ్చల్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోని కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. పార్టీ విభాగాలు, ఫ్రంట్‌ల నాయకులు వజ్రేష్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లా ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కోసం కృతనిశ్చయంతో పని చేస్తామని వజ్రేష్ స్పష్టం చేశారు.

# పేదింటి బిడ్డ పెళ్లికి బీఆర్ఎస్ నాయకుల ఆర్థిక సహాయం

**కేశంపేట, మేజర్‌న్యూస్ (నవంబర్ 22):** కేశంపేట మండలం తొమ్మిదిరేకుల గ్రామానికి పేదింటి బిడ్డ పెళ్లికి శనివారం బీఆర్ఎస్ నాయకులు ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామానికి చెందిన పోలమోని చెన్నమ్మ-దివంగత శేఖర్‌ల కూతురు తులసి పెళ్లికి కుటుంబసభ్యులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్న మాజీ ఏఎంసీ వైస్‌చైర్మెన్ వర్కాల లక్ష్మీనారాయణగౌడ్ రూ. 5 వేలు, కొందరు బీఆర్ఎస్ నాయకులు రూ. 10 వేలతో పాటు 50 కేజీల బియ్యం అందజేశారు. నాయకులకు అమ్మాయి కుటంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సావిత్రి బాల్‌రాజ్‌గౌడ్, నాయకులు రాంరెడ్డి, యాదయ్య, నర్సింలు, అంజనేయులు, శేఖర్‌గౌడ్, పురుషోత్తంగౌడ్, అంజనేయులు, మల్లేష్, యాదగిరి, జంగయ్య, నరేష్, కిషోర్, పోగుల మల్లేష్, అరవిందరెడ్డి, కావలి చంద్రయ్య, గోపాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.





**నిత్యావసర సరుకులు అందజేసిన కాంగ్రెస్ నాయకులు**

తులసి పెళ్లికి మండల కాంగ్రెస్ నాయకుడు బీస కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు 10 వేల విలువైన వంట సరుకులను అందజేశారు. నాయకులు తులసిని ఆశీర్వదించారు. నాయకులకు కుటుంసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుత్తి శేఖర్, చంద్రయ్య, చిట్టిరెడ్డి రాంరెడ్డి, నిరంజన్, శంభుల శేఖర్, నర్సింహ్మారెడ్డి, కందన శివయ్య, పాండు, లక్ష్మయ్య, అంజయ్య, సత్తయ్య, చెన్నయ్య, సాయన్న, శ్రీరాములు పాల్గొన్నారు.

# 24న మాడ్గులలో ఇందిరా మహిళాశక్తి చీరల పంపిణీ

- ముఖ్య అతిథిగా హాజరుకానున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి
- మండలవ్యాప్తంగా అన్ని జి.పిల కు చెందిన 18యేండ్లు నిండిన యువ తులు మొదలు మహిళలందరికి సుమా రు 22వేల పైచిలుకు చీరల పంపిణీ
- మహిళాగ్రూపుల సభ్యురాం డ్లు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులం తా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 22): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం 18 యేండ్లు నిండిన యువతులు మొదలు మహిళలందరికి ఇందిరా మహిళాశక్తి పథకం ద్వారా సరఫరా చేయబడ్డ చేనేత చీరలు పంపిణీ కార్యక్రమాన్ని ఈనెల 24న మాడ్గుల రైతువేదికలో నిర్వహించనున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. మధ్యాహ్నం 3గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మండల ంలోని అన్ని గ్రామపంచాయతిలకు చెందిన సుమారు 22వేల మంది మహిళలకు ఇందిరామ హిళాశక్తి చీరలు పంపిణీగావిస్తారని ఆయన పేర్కొన్నారు. ఈమేరకు శనివారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల స్వయం



సహాయక సంఘాల సభ్యురాండ్లు, మహిళలు, 18యేండ్లు నిండిన యువతులతో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి

**బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అనంత్‌రెడ్డి**

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 22): గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని భారతీయ జనతా పార్టీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... చేవెళ్ల నియోజకవర్గంలోని గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు తక్షణమే నిర్మించాలని డిమాండ్ చేశారు. 2016లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాలలను ప్రభుత్వం ప్రారంభించిందని, అప్పటి నుంచి ఇప్పటి వరకు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఇతర నియోజకవర్గాల్లో గురుకులాలకు సొంత భవనాలు నిర్మించిన ప్రభుత్వం చేవెళ్లలో ఎందుకు సొంత భవనాలు నిర్మించలేదని ప్రశ్నించారు. అద్దె భవనాల్లో కనీస విద్యా-వసతి, సౌకర్యాలు లేక పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు



పడుతున్నారన్నారు. గురుకులాల అభివృద్ధిపై ప్రభుత్వం ఇప్పటికైన స్పందించి సొంత భవనాలు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు చీర శ్రీనివాస్, పెద్దోళ్ల మహేందర్, పత్తి సత్యనారాయణ, బండారి చంద్రశేఖర్‌రెడ్డి, అల్లాడ అభిశేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# కౌకుంట్లలో సత్యసాయి జయంతి వేడుకలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 22): మానవ సేవే మాధవసేవ అని డీసీఎంఎస్ మాజీ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి అన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జయంతి సందర్భంగా మండల పరిధిలో కౌకుంట్ల గ్రామంలో జయంతి వేడుకలు జరిపి పల్లకి సేవ, భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా పారిశుద్ధ కార్మికులకు బెడ్‌షీట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మానవ సేవే మాధవసేవ అని, భగవాన్ సత్యసాయి బాబా సూక్తిని, స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. గ్రామ ఆరోగ్యానికి, పరిశుభ్రతకు కష్టపడుతున్న పారిశుద్ధ కార్మికులకు అండగా ఉండటం మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల సత్యసాయి భజనమండలి కన్వీనర్ శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ మల్లారెడ్డి, మాజీ గుడి చైర్మెన్ వెంకట్‌రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు సత్యనారాయణ, స్కూల్ చైర్మెన్ శివరామ్, జి. బాలవికాస్‌కారంజి, నాగేశ్వర్‌రెడ్డి, వెంకయ్య, నాగేష్, కృష్ణయ్య, శివకుమార్, మహేందర్, కృష్ణ, రవికుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వందేమాతర గీతం ప్రత్యేకత

## ప్రతి విద్యార్థి తెలుసుకోవాలి- బీజేపీ



**యాచారం, మేజర్ న్యూస్ (నవంబర్ 22 ):** వందేమాతర గీతం రచించి 150 ఏళ్ళు గడిచిన సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం రోజు మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు జరుపుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో యాచారం జిల్లా ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులతో కలిసి వందేమాతరం ఆలపించి,గీతం ప్రత్యేకతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్ మాట్లాడుతూ... వందేమాతర గీతాన్ని 1875లో బంకిం చంద్ర చటర్జీ రచించిన అనంతరం, 1896 లో మొట్ట మొదటి సారిగ రవీంద్రనాథ్ ఠాగూర్ ఆలపించారని తెలిపారు. భారతదేశాన్ని బానిస సంకెళ్ల నుంచి విముక్తులను చేయడంలో ఉద్యమకారులకు ఊపిరి పోసిన గీతం వందేమాతరం అని, వందేమాతరం నినాదంతో ఎన్నో ఉద్యమాలు చేసి స్వతంత్రాన్ని దక్కించుకున్నామని అన్నారు. ఇలాంటి గొప్ప గీతాన్ని విద్యార్థులు అందరూ ఆలపించి, ఆ గీతం యొక్క గొప్పతనాన్ని తెలుసుకోవాలని పేర్కొన్నారు. గొప్ప గీతం యొక్క ప్రత్యేకత చరిత్రలో నిలిచిపోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి మండలి సమావేశమై వందేమాతరం రాసి 150 సంవత్సరాలు అయినా సందర్భంగా వేడుకలు చేసుకోవాలన్న పిలుపుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. వందేమాతరం గీతం లో అఖండ భారతదేశం లో ఉన్న సంస్కృతి, సంప్రదాయాలు ఆచార వ్యవహారాలను స్పృశిస్తూ దేశ ప్రజలు సమైక్యతతో సంఘటితంగా ఉండాలని పొందుపరిచారాని, 1905 లో జరిగిన బెంగాల్ విభజన లో స్వదేశీ ఉద్యమం లో ఎక్కవగా ప్రజలు ఆకర్షితులై ఉత్తేజంగా స్వాతంత్ర ఉద్యమం లో పాల్గొన్నారని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు కుమ్మరి గూడెం పురుషోత్తం, ఆంబోజి జగదీశ్ యాదవ్, రాయకంటి విజయ్ కుమార్, దేవరకొండ ఈశ్వర్, నాయిని పాండు రెడ్డి,తాంద్ర రవీందర్, పగడాల శ్రీశైలం, పల్లపు నరేష్, మాధం జంగయ్య, నడుకుడి కృష్ణ, పత్తి రాజు,అండెకర్ సురేష్,బూత రాజు నాగరాజు,కొండాపురం నాగరాజు, సంగేమ్ శ్రీనాథ్,కుంచారం సందీప్ రెడ్డి, కర్నాటి రాజు, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



నిజాంపేట్ మేజర్ న్యూస్ : అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సూచించారు. శనివారం కూకట్పల్లి మండలం పరిధిలోని వివేకానంద నగర్, హైదర్ నగర్, ఆల్విన్ కాలనీ, కూకట్పల్లి (పార్ట్) డివిజన్ల పరిధిలోని పలువురికి కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 55 మంది లబ్ధిదారులకు రూ.55,06,380 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావులతో కలిసి లబ్ధిదారులకు చెక్కుల రూపేణా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని, పేదింటి ఆడ బిడ్డలకు పెద్ద అన్న లాగా నిలుస్తారని కొనియాడారు. నిరుపేదల ఆడ బిడ్డల పెళ్లికి దేశంలో ఎక్కడా లేని విధంగా మానవతా దృక్పథంతో కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకం ప్రవేశపెట్టడం జరిగినదన్నారు. పేదింటి వారి ఇండ్లలో సంతోషంతో ఆడ పిల్లల పెండ్లి జరగాలని సదుద్దేశంతో కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకం ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నట్లు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, నాయినేనీ చంద్రకాంత్ రావు, మారేళ్ల శ్రీనివాస్, శివరాజు గౌడ్, మోజేశ్, చిరుమర్తి రాజు, మున్నా, బసంత్ రాజు, గోపాల్, లింగం, సత్యనారాయణ, శ్రీనివాస్, లబ్ధిదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కు ఆహ్వానాల వెల్లువ



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కి వివిధ శుభకార్యాలలో పాల్గొనాలని పలు ఆహ్వానాలు వెలువత్తాయి. శనివారం వారి నివాసంలో పలువురు నియోజకవర్గం ప్రజలు కలిసి వివాహాది శుభాకార్యాల ఆహ్వానాలను అందజేశారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ అభిమాని నూతనంగా తీసుకున్న కార్ ని నడిపిన అనంతరం వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి ఉన్నతస్థాయికి చేరుకున్నప్పుడే విద్య నేర్పిన గురువులకు గుర్తింపు : ఎమ్మెల్యే కెపి.వివేకానంద





జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రతి విద్యార్థి ఉన్నతస్థాయికి ఎదిగినప్పుడే తల్లిదండ్రులతో పాటు విద్య నేర్పిన గురువులకు గుర్తింపు ఉంటుందని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద అన్నారు. శనివారం 128 చింతల్ డివిజన్ ఐడిపిఎల్ చౌరస్తాలోని నవజ్యోతి హై స్కూల్ నందు పూర్వ విద్యార్థుల (1985-2015) సమ్మేళనంలో భాగంగా నిర్వహించిన ఆలుమ్ని నీట్ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులతో, పూర్వ విద్యార్థులు పాఠశాలల ఉపాధ్యాయులు, వారికి ఉన్న అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యం పూర్వ విద్యార్థుల సమ్మేళనం కోసం ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పూర్వ విద్యార్థులు వారి, వారి రంగాలలో గల విషయ పరిజ్ఞానాన్ని మార్పిడి ద్వారా ఇతరులతో పంచుకొని అభివృద్ధి చెందినపుడే చదువు చెప్పిన పాఠశాలకు, పుట్టిన ఊరికి మంచి పేరు గండించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ ఇందిరా మలిరెడ్డి, పాఠశాల వ్యవస్థాపకులు రవీందర్ రెడ్డి బొమ్మారెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ ఆదిత్య కృష్ణారెడ్డి మలిరెడ్డి, ప్రిన్సిపాల్ రూపాంజలి బొమ్మ రెడ్డి, అకాడమిక్ ఇంచార్జ్ రామిరెడ్డి, శ్రేయోభిలాషి శాస్త్రి, డివిజన్ ప్రధాన కార్యదర్శి సుధాకర్, నాయకులు జల్దా లక్ష్మీనాథ్, క్రాంతి యాదవ్, కార్తీక్ గౌడ్, బంటి, బాలు నేత, ఇర్ఫాన్, అల్లావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# కొంపల్లిలో సితారే గోల్డ్, డైమండ్స్ షోరూం ప్రారంభం





కొంపల్లి మేజర్ న్యూస్ : కొంపల్లిలోని మెట్రో క్యాష్ అండ్ క్యారీ ప్రక్కన సితారే గోల్డ్, డైమండ్ రెండవ ప్రీమియం జ్యువెలరీ షోరూమ్ ను శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కుతుబుల్లాపూర్ ఎమ్మెల్యే కే.పీ వివేకానంద గౌడ్, ప్రముఖ సినీనటి నిధి అగర్వాల్, బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి నరసింహ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి షో రూంను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సితారే లోని ప్రతి గోల్డ్ జ్యువెలరీ హుయిడ్ హాల్ మార్క్ తో, ప్రతి డైమండ్, జెమ్ స్టోన్ కఠిన నాణ్యత ప్రమాణాలతో ఎంపిక చేయబడిందన్నారు. గ్రాండ్ ఓపెనింగ్ సందర్భంగా సితారే గోల్డెన్ డైమండ్ ప్రత్యేక ఆఫర్లను ప్రకటించిందని తెలిపారు. అనంతరం సితారే గోల్డ్, జ్యెల్లర్స్ మేనేజ్మెంట్ మాట్లాడుతూ కొంపల్లిలో కొత్త షో రూంను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అభివృద్ధిలో ముందుకు పోతున్న సుచిత్ర కొంపల్లి ఏరియాలలో కస్టమర్లకు మంచి డిజైన్లు అందించడమే లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిపారు.

# వైష్ణవి పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



జీడిమెట్ల మేజర్ న్యూస్ : జగద్గిరిగుట్టలోని వైష్ణవి టెక్నో పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్, మల్లారెడ్డి ఆసుపత్రిలు సంయుక్తంగా శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ అధ్యక్షులు లయన్ బిర్రు ఆంజనేయులు, జోనల్ సభ్యులు లయన్ పాషాలు ముఖ్యఅతిథిలుగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో జనరల్, గుండె, కంటి, దంత, మహిళ తదితర విభాగాలలో వైద్య పరీక్షలు చేశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులకు వివిధ పరీక్షల నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేశారు. ఈ సందర్భంగా లైయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ అధ్యక్షులు లయన్ బిర్రు ఆంజనేయులు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలలో లైయన్స్ క్లబ్ ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. వైష్ణవి పాఠశాల యాజమాన్యం ముందుకు వచ్చి వైద్య శిబిరాన్ని పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలతో పాటు, పేద విద్యార్థులకు ఆర్థిక చేయూత, ఆస్పత్రుల వద్ద నిరంతరాయంగా టిఫిన్ ఏర్పాటు లాంటి కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైష్ణవి పాఠశాల చైర్మన్ సిహెచ్ నరసింహులు గౌడ్, డైరెక్టర్ జి. బాలరాజు, పాఠశాల ప్రిన్సిపాల్ సాయిబాబా, లయన్స్ క్లబ్ ప్రతినిధులు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల మన్ననలు పొందాలి : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : ఉదయాన్నే నిద్రలేవగానే కప్పు వేడివేడి టీ తాగందే చాలా మందికి రోజు ప్రారంభంకాదని, అలాంటి టీ ని వినియోగదారుల అభివృద్ధికి తగ్గట్లు అందజేస్తూ వారి మన్ననలు పొందాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ లోని సాయి బాలాజీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన రాజన్న టీ కొట్టును కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వారి వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని, ప్రజలనుండి నుండి మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఒక వ్యక్తి జీవితాన్ని పూర్తిగా మార్చేసే దీక్ష అయ్యప్ప దీక్ష : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : ఒక వ్యక్తి జీవితాన్ని పూర్తిగా మార్చేసే దీక్ష అయ్యప్ప దీక్ష అని, అప్పటి వరకు ఉన్న ఆహార అలవాట్లు, శారీరక సౌకర్యాలు, జీవనశైలి మొత్తం పూర్తిగా మారిపోతాయని, ఒక మనిషిగా కాకుండా దేవుడి భక్తుడిగా దైవానికి ప్రతిరూపంగా మారిపోతాడు కనుక, అయ్యప్ప దీక్ష చేపట్టిన వారిని స్వామి అని పిలుస్తారని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి మల్లంపేట్, గాగిల్లాపూర్ ప్రాంతాలలో అయ్యప్ప స్వాములు వారు ఏర్పాటు చేసుకున్న అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# డయాగ్నస్టిక్స్ హబ్‌ను పరిశీలించిన డిఎం ఎచ్ఓ స్వర్ణ కుమారి

**వికారాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 21):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి స్వర్ణకుమారి జిల్లా కేంద్రంలోని తెలంగాణ డయాగ్నస్టిక్స్ హబ్‌ను సందర్శించి టీ హబ్ లోని లెబరేటరీ ఎక్విప్మెంట్స్ పరిశీలించారు. టీ హబ్‌లో తరచుగా నిర్ధారణ పరీక్షలకు అంతరాయం కలగడానికి గల కారణాలను టీ హబ్ ఇన్చార్జ్ శ్రీని వాస్ ను మరియు అబ్బాట్ కంపెనీ సర్వీస్ ఇంజనీర్‌ను అడిగి తెలుసుకున్నారు. గత మూడు నెలల నుండి టీ హబ్‌లోని కొన్ని పరికరాలు తరచుగా రిపేర్‌లకు గురవుతున్నాయని ఇలా రిపేర్లకు గురి కావడం వల్ల రోగులకు నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం కష్టమవుతుందని వెంటనే రిపేర్ చేసి వాటిని పనిచేసే స్థితిలోనికి తీసుకురావాలని కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి బ్యాకప్‌గా ముఖ్యమైన పరికరాలను ఉంచాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి టీ హబ్ లోని అన్ని గదులను పరికరాలను పరిశీలించి వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి శాంపుల్ కలెక్షన్ వాహనాల ద్వారా సేకరించిన శాంపిల్స్ యొక్క ఫలితాలను వీలైనంత తొందరగా పేషెంట్లకు మెసేజ్ రూపంలో పంపించాలని, జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాల మేరకు శాంపిల్స్ సేకరించాలని తరచుగా టీ హబ్ లోని పరికరాలకు మరమ్మత్తులు రాకుండా కంపెనీ మెయింటెనెన్స్ సిబ్బంది



చూసుకోవాలని సూచించారు. అనంతరం డయాలసిస్ సెంటర్‌ను సందర్శించి అక్కడి వసతులను పరిశీలించి సంబంధిత ఇన్చార్జికు తగు సూచనలు చేశారు. అనంతరం గౌరవ శాసనసభ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారిని క్యాంపు కార్యాలయంలో కలిసి పుష్పగుచ్చం మరియు శాలువాతో సన్మానించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారితో



డిప్యూటీ ఆఓఉ లు డాక్టర్ రవీంద్ర యాదవ్, డాక్టర్ ప్రవీణ్ కుమార్ మరియు డిప్యూటీ డెమో శ్రీనివాసులు ఉన్నారు.

# నకిలీ పత్రాలాట...

## నకిలీ డాక్యుమెంట్లతో భారీ మోసం

- నకిలీ పత్రాలు సృష్టించి అక్రమంగా 15 ప్లాట్లు కబ్జా
- 15 ప్లాట్లపై లక్షల్లో లోన్లు తీసుకున్న వైనం
- నకిలీ పత్రాలతో కీసర, ఘట్‌కేసర్, శామీర్ పేట మండలాలలో గల 15 ప్లాట్లపై లోన్లు
- 37 మంది పై విచారణ చేసి 17 మందిని అరెస్ట్ చేసిన కీసర పోలీసులు
- పరారీలో ఉన్న 20 మంది కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి
- వివరాలు వెల్లడించిన కీసర సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు



కీసర, మేజర్ న్యూస్ :
లక్షల రూపాయల విలువైన 15 ప్లాట్లపై మహమ్మద్ పాషా, కిరణ్, సత్తు మహేష్ లతో పాటు వారి అనుచరులు కన్నేసి సదరు 15 ప్లాట్లపై నకిలీ పత్రాలను సృష్టించి కబ్జాలు చేసి ప్రైవేటు బ్యాంకులలో భారీ మొత్తంలో లోన్లు తీసుకున్న 37 మందిపై విచారణ చేసి 17 మందిని అరెస్టు చేయగా 20 మంది పరారీలో ఉన్నారని పరారీలో ఉన్న వారిని సైతం అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కీసర సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. పూర్తి వివరాలు ప్రకారం కాప్రా కి చెందిన రత్నాకరం కోటేశ్వరి అనే వృద్ధ మహిళ నాగారం గ్రామంలోని భవాని నగర్ లో 159 గజాల ప్లాట్ ను 1989లో కొనుగోలు చేసింది. సదరు 159 గజాల ప్లాట్ ను మహమ్మద్ పాషా, కిరణ్, సత్తు మహేష్ లతో పాటు వారి అనుచరులు డాక్యుమెంట్ రైటర్లు, సబ్ రిజిస్ట్రార్ తో కుమ్మక్కై ప్లాట్ కు సంబంధించి నకిలీ పత్రాలు సృష్టించి సదరు ప్లాట్ ను కబ్జా చేసి ప్రైవేట్ హౌసింగ్ ఫైనాన్స్ సంస్థలో రూ.35 లక్షలు రుణం తీసుకున్నారు. విషయం తెలుసుకున్న సదరు ప్లాట్ యజమాని రత్నాకరం కోటేశ్వరి గురువారం కీసర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఫిర్యాదు స్వీకరించిన కీసర పోలీసులు దర్యాప్తు చేయగా పైన తెలిపిన వ్యక్తులతో పాటు వారి అనుచరులు 2022 నుంచి ఇప్పటివరకు కీసర, ఘట్‌కేసర్, శామీర్ పేట మండలాలలో గల పరిసర ప్రాంతాల్లో సుమారు 15కి పైగా ప్లాట్లను టార్గెట్ చేసి, నకిలీ మరణ పత్రాలు, లీగల్ హెయిర్ సర్టిఫికెట్లు, ఫేక్ ఐడి కార్డులు, రబ్బరు స్టాంపులు, డూప్లికేట్ సీల్స్ ఆధారంగా విక్రయాలు చేసి, కొన్ని ప్లాట్లపై బ్యాంకులలో, మరికొన్ని ప్లాట్లపై హౌసింగ్ ఫైనాన్స్ సంస్థల్లో భారీ రుణాలు పొందినట్టు నిందితుల ఒప్పుకోవడంతో విచారించగా ఆధారాలు లభించగా మౌలాలి, దమ్మాయిగూడ, ఘట్‌కేసర్ తదితర ప్రాంతాల్లో నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో మొత్తం 37 మందిలో ప్రధాన పాత్ర పోషించిన కిరణ్, మహేష్, వారి అనుచరులతో పాటు స్టాంప్, డాకుమెంట్ల తయారీదారులు సహా మొత్తం 17 మంది నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. పరారీలో ఉన్న నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు తెలిపారు.

**ప్రజలకు సిఐ విజ్ఞప్తి:**

స్థల యజమానులు, కొనుగోలుదారులు తమ ప్రాపర్టీలకు సంబంధించిన ఎంకంబ్రెన్స్ సర్టిఫికెట్లు, ఎస్ ఆర్వో రికార్డులను సమయానికి చెక్ చేయాలని, ఏవైనా నకిలీ పత్రాలు,




అనుమానాస్పద రిజిస్ట్రేషన్లు, ఇంపర్సనేషన్ ఘటనలుంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా కీసర పోలీసులను సంప్రదించాలని సిఐ ఆంజనేయులు తెలిపారు.



కీసర మండలం గోధుమకుంట గ్రామం ఎలిఫెంట్ కాలనీ కి చెందిన చిట్టి రమణకి వైద్యం నిమిత్తం అయినా ఖర్చులు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చిన 18,000 రూపాయల చెక్కును లబ్ధిదారులకు మాజీ మంత్రివర్యులు, మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో గోధుమకుంట మాజీ సర్పంచ్ అకిటి మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.... కీసర,మేజర్ న్యూస్:

# నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి....

- రోడ్డు భద్రత నియమాలు పాటించాలి...
- యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి...
- సైబర్ నేరాల పై అవగాహన..
- రోడ్డు ప్రమాదాల నివారణే ముఖ్యం..
- పరిగి డిఎస్పి శ్రీనివాస్
- మన్నెగూడలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం



పూడూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 21):
అక్రమ రవాణా చట్ట వ్యతిరేక కార్యక్రమాలను అరికట్టడానికే కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించామని పరిగి డిఎస్పి శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మన్నెగూడలో కర్డాన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..చట్ట వ్యతిరేక కార్యక్రమాలను, శాంతిభద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. యువత మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. సైబర్ క్రైమ్,డ్రగ్స్ కి దూరంగా ఉండాలని అన్నారు.

వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేయాలని అవగాహన కల్పించడం జరిగింది. ప్రజలంతా శాంతియుత వాతావరణంలో జీవించడానికి ఈ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ప్రజల సహకారంతోనే నేరాల నియంత్రించడం సాధ్యమవుతుందని తెలిపారు. యువత చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని అన్నారు. మంచి భవిష్యత్తు కోసం చదువు పై దృష్టి సారించాలని తెలిపారు. ఎవరైనా గ్రామీణ ప్రాంతాలలో అపరిచిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి సిఐ శ్రీనివాస్ రెడ్డి, కొడంగల్ సిఐ శ్రీధర్ రెడ్డి, స్థానిక ఎస్సై భరత్ కుమార్ రెడ్డి, ఎస్సైలు రమణ, మోహనకృష్ణ ,సత్యనారాయణ ,రమేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు : ఎమ్మెల్యే టిఆర్ఆర్





పరిగి. మేజర్ న్యూస్ (నవంబర్ 21). ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు అందజేస్తామని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాంమోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి ఆర్ ఆర్ మాట్లాడుతూ...ప్రతి మహిళకు నాణ్యమైన చీరలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్లలోని చేనేత కార్మికులతో ప్రత్యేకంగా తయారు చేయించారని పేర్కొన్నారు. మహిళా సంఘాలతో పాటు ప్రతి ఇంటి మహిళలకు ఈ చీరలు అందజేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మహిళా సంఘాల తో పాటు ప్రతి మహిళకు చీరలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ఇందిరాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని తెలంగాణలో ప్రతి ఇంటికి సారే పెట్టుకొనేవిధంగా ప్రతి ఒక్కరికి 2 చీరలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందిరా గాంధీ మహిళ ప్రధాని భూ స్వాముల వద్ద భూములు తీసుకొని పేద వాళ్లకు పంపిణీ చేయడం, బ్యాంకులను జాతీయం చేసిన ఘనత రోటీ కపడ మఖాన్ అనే నినాదంతో సంస్కరణలు చేశారని గుర్తు చేశారు. మహిళల పేరు మీద ఇందిరమ్మ ఇళ్లు ప్రతి గ్రామంలో నిర్మించుకుంటున్నారని పేర్కొన్నారు. సుమారు 3500 ఇండ్లు నియోజకవర్గంలో కట్టడం జరుగుతుందన్నారు. సోనియా గాంధీ నగర్ మరియు రాజీవ్ గాంధీ నగర్‌గా పూడూరు మండలంలో కట్టియడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, ఆంజనేయులు, బ్లాక్ అధ్యక్షులు పార్థ సారథి పంతులు పట్టణ అధ్యక్షులు కృష్ణ amc వైస్ చైర్మన్ అయూబ్ మండల అధ్యక్షులు సురేందర్ ముదిరాజ్, విజయ్ కుమార్ రెడ్డి, అశోక్, నారాయణ, జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లక్నాపూర్ ప్రాజెక్టులో బోటు సేవలను ప్రారంభించిన ఎమ్మెల్యే టిఆర్ఆర్...



పరిగి. మేజర్ న్యూస్ (నవంబర్ 21). పరిగి మండల పరిధిలోని లక్నాపూర్ ప్రాజెక్టులో తెలంగాణ టూరిజం శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బోటు సేవలను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆయన సతీమణి ఉమా రామ్మోహన్ రెడ్డి తో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి బోటు సేవలను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు స్వయంగా బోటులో ప్రయాణించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టిఆర్ఆర్ మాట్లాడుతూ.... "ఎన్నో రోజులుగా పరిగి ప్రాంత ప్రజల కల నెరవేరిన రోజు ఇది" అని పేర్కొన్నారు. పరిగి ప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి ఈ బోటు సేవలు కొత్త ఊపిరి నింపనున్నాయని తెలిపారు. ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండేలా ఒక వ్యక్తికి టికెట్ ధర కేవలం రూ.100 మాత్రమేగా నిర్ణయించినట్టు వెల్లడించారు. లక్నాపూర్ ప్రాజెక్టు అభివృద్ధి ద్వారా పర్యాటకంతో పాటు స్థానిక ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని అన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ వేగం...

### పేదల ఇంటి కల సాకారం: సురేందర్ ముదిరాజ్

**మేడ్చల్, మేజర్ న్యూస్, (నవంబర్, 21):**

పేదల సొంతింటి కలను సాకారం చేయాలని లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద గౌడవెల్లి గ్రామంలో లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పత్రాల పంపిణీ చేపట్టారు.

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గౌడవెల్లి గ్రామంలో, మున్సిపల్ అధికారుల సమక్షంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు వారి ఇండ్ల వద్దే ప్రొసీడింగ్స్ పత్రాలు శుక్రవారం అందజేశారు.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల ఫోరం మాజీ అధికార ప్రతినిధి, గౌడవెల్లి మాజీ సర్పంచ్ గరిసెల సురేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ, "ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ వేగవంతంగా జరగడం పేదల ఇంటి కలను నిజం చేస్తోంది. రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం పేదల పక్షాన నిలబడి, సొంతిల్లు అనే అమూల్యమైన వరం అందిస్తోంది" అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమణారెడ్డి, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు గువ్వ రవి ముదిరాజ్, మాజీ సర్పంచ్ రేణుక భగవాన్ దాస్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్. వినోద్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పి. మురళి గౌడ్, సింగిరెడ్డి రఘుపతి రెడ్డి, గువ్వ సంధ్య సురేష్ ముదిరాజ్, ఎస్. హరిశంకర్, మున్సిపల్ వార్డు అధికారులు మహిపాల్ రెడ్డి, జైపాల్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు డి. గోపాల్, కాంగ్రెస్ నాయకులు దాసరి గణేష్ యాదవ్, మలిగే విష్ణు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భక్తి శ్రద్ధలతో ధ్వజ స్థంభం బొడ్రాయికి జలాభిషేకం

- **ముగిసిన మొదటి వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా, మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్**
- **ఉత్సవాల్లో అన్న దాన కార్యక్రమం నిర్వహించిన యాలాల మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా**





యాలాల మేజర్ న్యూస్:(నవంబర్ 21)మండల కేంద్రంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న హనుమాన్ దేవాలయ ధ్వజ స్థంభం బొడ్రాయి మొదటి వార్షికోత్సవం శుక్రవారం అభిషేకం జలాభిషేకం భక్తి శ్రద్ధలతో ఘనంగా ముగిసినాయి.గత రెండు రోజులుగా పూజలు భజనలు సాగినాయి.మూడవరోజు ఆంజనేయస్వామికి అభిషేకం ముఖ్యంగా బొడ్రాయికి గ్రామ ప్రజలు జలాభిషేకం అత్యంత భక్తి శ్రద్ధలతో చేశారు.గ్రామ ప్రజలు భక్తితో భగవంతుడిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ ఉత్సవాల్లో యాలాల మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా అన్నదాన కార్యక్రమం నిర్వహించాడు. అనంతరం భక్తులు మహాప్రసాదాన్ని స్వీకరించారు.ఈ ఉత్సవాలు విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యాలాల మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా,మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్, యాలాల మాజీ సర్పంచులు సిద్రాల సులోచన,రవీందర్, మాజీ ఉప సర్పంచ్ గొల్ల శ్రీనివాస్,రాపోల్ రాములు, నాగారం పాండు గౌడ్, భాస్కరాచారీ,కమ్మరి శేఖర్, శ్యామ్ ప్రసాద్,బాయిమీది అశోక్,నర్సింగ్,యాదప్ప, అన్నారం రాజు,జి.వి.రెడ్డి పండరి ప్రభాకర్,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కు వెళ్లక్కర్లేదు... మేడినోవాలోనే క్లిష్టమైన గుండె చికిత్సలు

- **క్యాత్ ల్యాబ్‌తో వరుస విజయాలు**
- **రంధ్రం మూసివేత, బ్లాక్ నాళాల చికిత్సలు సక్సెస్**



**మేడ్చల్,మేజర్ న్యూస్, నవంబర్ 21):**

మెడిసిటీ గ్రూప్ ఆధ్వర్యంలోని మెడినోవా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అత్యంత క్లిష్టమైన గుండె సమస్యలను వరుసగా విజయవంతంగా చికిత్స చేస్తూ మేడ్చల్ ప్రాంతంలో అరుదైన వైద్యంతో నమ్మకాన్ని కల్పిస్తోంది. హైదరాబాదుకు వెళ్లాల్సిన అవసరం లేకుండా అత్యాధునిక పరికరాలతో కూడిన క్యాత్ ల్యాబ్, అనుభవజ్ఞులైన కార్డియాలజీ నిపుణులతో మెడినోవా ముందంజలో ఉంది.

**పెద్ద ఆపరేషన్ లేకుండానే గుండె రంధ్రం మూసివేత:**

వరంగల్‌కు చెందిన కావేరి బేతల్ (29) మానసిక అనారోగ్యంతో బాధపడుతుండగా, ఇటీవల గుండె సమస్యలు ఉత్పన్నమయ్యాయి. స్థానిక వైద్యులు ఆమెను హైదరాబాదుకు వెళ్లాలని సూచించగా, బంధువులు మేడ్చల్‌లోని మెడినోవా హాస్పిటల్‌కు తీసుకువచ్చారు.
పరీక్షల్లో ఆమె గుండెలో పుట్టుకతోనే ఉన్న చిన్న రంధ్రం ఉన్నట్లు తేలింది. రోగి మానసిక పరిస్థితిని పరిగణలోకి తీసుకున్న ప్రొఫెసర్ డా. కె. జగదీష్ రెడ్డి బృందం పెద్ద శస్త్ర చికిత్స అవసరం లేకుండా కాథెటర్ ఆధారిత ఆధునిక ఇమేజింగ్ సాంకేతికతతో రంధ్రాన్ని మూసివేసింది. రోగి పూర్తిగా కోలుకుని డిశ్చార్జ్ అయ్యారు.

**68 ఏళ్ల వృద్ధుడికి బైపాస్ సర్జరీ అవసరం లేకుండా:**

చికిత్స

విజయవాడకు చెందిన సీతారాం ప్రసాద్ (68) గుండె నాళాలు అత్యంత సన్నగా మారటం, బ్లాకులు ఏర్పడటం వల్ల పరిస్థితి తీవ్రంగా మారింది. మేడినోవా వైద్యులు ఆయన వయస్సు, ఆరోగ్య పరిస్థితిని పరిగణనలోకి తీసుకొని ఓసీటీ గైడెన్స్ పీటీసీఏ మరియు ఇంట్రా వ్యాస్కులర్ లితోట్రిప్సి పద్ధతులను వినియోగించారు. 3డీ కెమెరా గైడెన్స్‌తో ఐవీఎల్ బెలూన్ సాయంతో బ్లాక్ అయిన నాళాల్లో స్టంట్ అమర్చి, బైపాస్ లేదా ఓపెన్ హార్ట్ సర్జరీ అవసరం లేకుండా రోగికి ప్రాణరక్షణ చికిత్స అందించారు. అనంతరం రోగి పూర్తిగా కోలుకుని డిశ్చార్జ్ అయ్యారు.



**మేడ్చల్‌లోనే అత్యుత్తమ హృదయ సేవలు అందుబాటులో:**

గత రెండు నెలలుగా పలు సంక్లిష్ట గుండె కేసులను విజయవంతంగా చికిత్స చేస్తున్న నేపథ్యంలో సీనియర్ కన్సల్టెంట్ కార్డియాలజిస్టు డా. కె. జగదీష్ రెడ్డి మాట్లాడుతూ..
"ఇప్పటి వరకు హైదరాబాదులోని పెద్ద ఆసుపత్రుల్లో మాత్రమే లభించే అధునాతన గుండె వైద్య సేవలు ఇప్పుడు మేడ్చల్ మెడినోవాలోనే అందుబాటులో ఉన్నాయి. రోగులు బయటకు వెళ్లాల్సిన అవసరం లేకుండా మేము ఇక్కడే అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం" అని తెలిపారు.